లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక 222, | పేజీలు -12 | గురువారం - 11 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

నేడు ఢిల్లీలో కాంగ్రెస్ అత్యసవర సమావేశం.. అజెండా ఇదేనా?



- బెంగాల్ పరిణామాల నేపథ్యంలో భేటీకి రాజకీయ ప్రాధాన్యం
- 'ఇండియా' కూటమిని కాపాడుకోవడంపై చర్చించే అవకాశం
- ఆర్థిక సంక్షోభంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కార్యాచరణ

కాంగ్రెస్ వర్సెస్ టీవీకే



చెన్నై : కన్యాకుమారి జిల్లా కిల్లియూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే , మంత్రి రాజేష్ కుమార్ ఎన్నికను వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించేందుకు టీవీకే అభ్యర్థి సబీన్ నిర్ణయించారు. ఆయన గెలుపు చెల్లదని ప్రకటించాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నికలలో 1,311 ఓట్లతో రాజేష్ కుమార్ సబీన్‌పై గెలిచారు. సోమవారం సబీన్ స్వయంగా కన్యాకుమారి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు.

హార్ముజ్ జలసంధి సమీపంలో కూలిన అపాచీ హెలికాప్టర్



- నీటిలో చిక్కుకున్న ఇద్దరు సిబ్బందిని కాపాడిన యూఎస్ నేవీ డ్రోన్ బోట్
- అమెరికా సైనిక చరిత్రలో ఇలాంటి రెస్క్యూ ఆపరేషన్ ఇదే తొలిసారి
- పైలట్లను కాపాడిన కార్సెయిర్ అనే అటానమస్ డ్రోన్ బోట్
- సరోనిక్ టెక్నాలజీస్‌కు సహ వ్యవస్థాపకుడిగా ఉన్న భారత సంతతి ఇంజినీర్

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి.. మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం!

- గతంలో వీపనగండ్ల వెళ్లినప్పుడు మినీ స్టేడియం కావాలని జూపల్లిని అడిగిన స్థానిక యువత
- తన సొంత భూమి ఇస్తానని నాడు మాట ఇచ్చిన జూపల్లి
- రూ. 1.50 కోట్లకు పైగా విలువున్న భూమిని విరాళంగా ఇచ్చిన మంత్రి



ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న రేవంత్

- ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అన్న రేవంత్
- ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఫ్యూచర్ సిటీ నిలవబోతోందని వ్యాఖ్య
- ప్రపంచంలోని గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం



హైదరాబాద్: తెలంగాణ చరిత్రలో ఒక సరికొత్త మైలురాయి లిఖించబడబోతోంది. హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే 'భారత్ ఫ్యూచర్ సిటీ' కల సాకారమయ్యేందుకు తొలి అడుగు పడింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ భవన ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఈ భారత్ ఫ్యూచర్ సిటీ నిలవబోతోంది" అని అత్యంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అథారిటీ భవనాన్ని కేవలం 6 నెలల రికార్డు సమయంలోనే నిర్మించి పూర్తి చేయడం విశేషం. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో, 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక భవనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ఈ ఫ్యూచర్ సిటీ ఒక నిలువెత్తు ప్రతీకగా మారబోతోందని సీఎం వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌లోని మరో విశేషం ఏంటంటే.. ఈ భవనం ప్రారంభం కాకముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి 'నెట్ జీరో' భవనంగా గుర్తింపు పొందింది. అంటే పర్యావరణానికి ఎలాంటి హాని చేయకుండా, సహజ వనరుల వినియోగంతో ఈ కార్యాలయాన్ని రూపొందించారు. ప్రపంచంలోని అత్యంత గొప్ప నగరాల్లో ఒకటిగా ఈ ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని సీఎం స్పష్టం చేశారు.

ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర.. నెహ్రూ రికార్డు బ్రేక్

- సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానిగా మోదీ సరికొత్త రికార్డు
- జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించిన మోదీ
- 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్డీఏ ప్రత్యేక సమావేశం
- ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న కార్యక్రమానికి అగ్రనేతల హాజరు
- మోదీకి అభినందనగా తీర్మానం ఆమోదించే అవకాశం



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఒక అరుదైన మైలురాయిని అందుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు

2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి



- ప్రధానిగా నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టారన్న బండి సంజయ్
- అత్యధిక కాలం ప్రధానిగా మోదీ పేరు లిఖించబడిందని హర్షం
- మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిదని వ్యాఖ్య

కల నెరవేరేనా.. మినిస్ట్రీ దక్కేనా?



నల్లగొండ : మంత్రివర్గ విస్తరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రెండున్నర ఏళ్లుగా జిల్లాలో మూడో మంత్రి పదవి కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. ఈ నెలాఖరులోగా రాష్ట్ర కేబినెట్ విస్తరణ జరుగుతుందన్న చర్చ నేపథ్యంలో మంత్రి పదవిపై చర్చ జోరందుకుంది. ఈసారైనా జిల్లాకు మరో మంత్రి పదవి వస్తుందా? మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్‌లలో ఎవరిని మినిస్ట్రీ వరిస్తుందన్న చర్చ సాగుతోంది.

మానవత్వం చూపించాల్సిన చోట అమానవీయంగా ప్రవర్తిస్తారా?

నువ్వు ఇచ్చింది ఏందయ్యా బోడే? లోకేష్ పై జగన్ ఫైర్

- కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది
- సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శ
- స్టీల్ ప్లాంట్ ప్రమాదం బాధాకరం
- స్టీల్‌ప్లాంట్ బాధితులకు కూటమి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి
- లోకేశ్ లాంటి మనుషులు కూడా ఉంటారా? అనిపించింది
- 95 శాతం కాలిన గాయాలతో ఒకరు చికిత్స పొందుతున్నారు
- వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.



విశాఖపట్నం: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పరిస్థితిపై అందరూ ఆలోచించాల్సిన తరుణం వచ్చిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీనేనని.. ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారాయన. బుధవారం సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదం బాధాకరం. ప్రమాదంలో 9 మంది చనిపోయారు. గాయపడ్డ ఐదుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 95 శాతం కాలిన గాయాలతో ఒకరు చికిత్స పొందుతున్నారు అని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది. ఈ విషయంలో గట్టిగా పోరాటం చేశాం.

ఏపీ రాజధానిలో కీలక పరిణామం.. అమరావతిలో రూ.1235 కోట్లతో కేంద్రం భారీ ప్రాజెక్ట్



- ★ అమరావతిలో భారీ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- ★ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాసాల కోసం రూ.1235 కోట్లు కేటాయింపు
- ★ మొత్తం 11 టవర్లలో 1504 నివాస గృహాలు నిర్మించనున్న సీపీడబ్ల్యూడీ
- ★ పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మాణం
- ★ నిర్మాణ, నిర్వహణ దశల్లో స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ), అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదం.. 24 గంటల్లోనే చెప్పిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్



- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున చెక్కులు అందించిన మంత్రి
- ఒక్కో కుటుంబానికి రూ. 1.72 కోట్ల వరకు ప్రయోజనాలు, ఉద్యోగం ఇస్తామన్న పవన్
- ప్రమాద కారణాలపై కేంద్ర ఉక్కుశాఖ త్రిసభ్య కమిటీ విచారణ ప్రారంభం
- రూ. 120 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

నేడు ఢిల్లీలో కాంగ్రెస్ అత్యసవర సమావేశం.. అజెండా ఇదేనా?

ఢిల్లీ: ఢిల్లీ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బలు, తృణమూల్ కాంగ్రెస్‌లో చెలరేగిన అంతర్గత తిరుగుబాటు కలకలం రేపుతున్నాయి. మరోవైపు ఆపరేషన్ లోటస్ భయాల మధ్య కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. దేశంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులందరూ గురువారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. వారందరినీ ఆహ్వానిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ లేఖలు రాశారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగనుంది. జూన్ 8న జరిగిన ఇండియా కూటమి సమావేశంలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఆ పరిణామాలు జరిగిన కొన్నిరోజులకే కాంగ్రెస్ ఈ అంతర్గత భేటీని నిర్వహించనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రతిపక్షాలు ఐక్యంగా ఎదుర్కొని వీగిపోయేలా చేశాయి. ఆ విజయాన్ని గత సమావేశంలో ఖర్గే అభినందించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి ఎదురుదెబ్బలు తగిలాయి. వాటి నుంచి కోలుకుని, మోదీ ప్రభుత్వాన్ని గట్టిగా ఎదుర్కొనేందుకు సరికొత్త ప్రణాళికను ఖర్గే రేపటి సమావేశంలో రాష్ట్రాల నేతలకు వివరించనున్నట్లు సమాచారం. దేశంలో ప్రస్తుతం నెలకొన్న క్లిష్ట పరిస్థితులపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐను మోదీ ప్రభుత్వం వాడుకుంటోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీనిపై దేశవ్యాప్తంగా ఎలా పోరాడాలనే దానిపై దిశానిర్దేశం చేయనున్నారని సమాచారం. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశ ఆర్థిక వాతావరణం దెబ్బతిన్నదని కాంగ్రెస్ భావిస్తోంది. కొత్త పెట్టుబడులు లేక ఉద్యోగాల సృష్టి నిలిచిపోయింది. ప్రైవేట్ గుత్తాధిపత్యం పెరిగింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఈ సమావేశంలో కార్యాచరణను సిద్ధం చేయనుంది. ముఖ్యంగా బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర సంక్షోభంలో పడింది. ఆ పార్టీ నేతలు సోనియా, రాహుల్‌లతో వరుస భేటీలు జరుపుతున్నారు. ఈ తరుణంలో ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ బంధం ఎలా ఉండబోతోందనే దానికి ఈ రేపటి సమావేశం దిక్సూచిగా మారనుంది.

కల నెరవేరేనా.. మినిస్ట్రీ దక్కేనా?

మొదటి పేజీ తరువాయి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్‌లలో ఎవరిని మినిస్ట్రీ వరిస్తుందన్న చర్చ సాగుతోంది. ఎప్పుడు కేబినెట్ విస్తరణ అంశం తెరపైకి వచ్చినా.. మొదట జిల్లా నేతలకు మంత్రి పదవిపైనే చర్చ జరగడం పరిపాటిగా మారింది. అయితే, ఈసారి పరిస్థితి సానుకూలంగా ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

రాజగోపాల్‌రెడ్డికి సంకేతాలు!

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కలువడంతో ఈ చర్చకు మరింత బలం చేకూరింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గతంలోనే హామీ ఇచ్చింది. కానీ, సామాజిక సమీకరణల దృష్ట్యా ఆయనకు అప్పుడు మంత్రి పదవి దక్కలేదు. దాంతో ఆయన కొంత నిరాశకు గురయ్యారు. మళ్లీ విస్తరణలో అవకాశం కల్పిస్తామని అధిష్ఠానం నుంచి రాజగోపాల్‌రెడ్డికి సంకేతాలు అందినట్లు సమాచారం. ప్రస్తుతం త్వరలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని, ఈసారి రాజగోపాల్‌రెడ్డి పక్కా బెర్త్ లభిస్తుందన్న చర్చ సాగుతోంది. ఇటీవల ఆయన రాహుల్‌గాంధీతో భేటీ అయిన సందర్భంలోనూ తనకు అధిష్ఠానం



ఏం హామీ ఇచ్చింది... తనకు అప్పగించిన బాధ్యతలను పక్కాగా ఎలా నిర్వర్తించారు.. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిన ఆవశ్యకతపై రాహుల్‌గాంధీకి వివరించినట్లు తెలిసింది. రాజగోపాల్‌రెడ్డి మాత్రం.. తాను రాహుల్‌గాంధీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు.

బాలునాయక్‌కు అవకాశం

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కూడా రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. జిల్లా నుంచి బలహీనవర్గాల కోటాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అదీ పాత తరం వారికి మాత్రమే మంత్రి పదవులు దక్కాయి. కొండా లక్ష్మణ్ బాపూజీ, కొమ్ము పాపయ్య, రవీంద్రనాయక్‌కు 1985కు ముందు మంత్రి పదవులు దక్కగా, ఆ తరువాత బలహీనవర్గాల కోటాలో మరెవరికి మంత్రి పదవి రాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా జిల్లాలో అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో సీనియర్ అయిన తనకు మంత్రి పదవి ఇవ్వాలని గతంలోనే ఎమ్మెల్యే బాలునాయక్ అధిష్ఠానాన్ని కోరారు. రాష్ట్ర కేబినెట్‌లో ఆదివాసీల నుంచి సీతక్కకు మంత్రి పదవి దక్కగా, లంబాడా కోటాలో బాలునాయక్‌కు ఇస్తారని, సీఎం రేవంత్‌రెడ్డి కూడా అందుకు సానుకూలంగా ఉన్నట్లు అప్పట్లో చర్చ జరిగింది.

నెలాఖరులో కేబినెట్ విస్తరణ?

ఈ నెల 18వ తేదీతో రాజ్యసభ ఎన్నికలు ముగియనున్నాయి. ఆ తరువాత రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఉంటుందని భావిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాకు మరో మంత్రి పదవి ఇస్తారని, ఏ క్షణంలోనైనా పిలుపురావచ్చన్న చర్చ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. జిల్లా నుంచి రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్‌లలో ఎవరో ఒకరికి మాత్రం పక్కాగా మంత్రి పదవి వస్తుందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ వర్సెస్ టీవీకే

మొదటి పేజీ తరువాయి


సోమవారం సబీన్ స్వయంగా కన్యాకుమారి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించిన ఫిర్యాదు లేఖను కిల్లియూర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, కౌన్సిల్ కార్యదర్శి , ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు కూడా పంపినట్టు ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు చేశారు.

పోస్టల్ ఓట్ల నిర్లక్ష్యం : ఎన్నికల నిబంధనల ప్రకారం లెక్కింపు జరపాల్సిన అనేక పోస్టల్ ఓట్లను అధికారులు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ నిర్దేశిత సమయం కంటే ముందే, అంటే ఉదయం 6 గంటలకే ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారని వివరించారు. సాంకేతిక లోపం పేరిట ఐదు రౌండ్ల ఓట్ల లెక్కింపు సరిగ్గా జరగలేదని, తాము ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా, కౌంటింగ్ అధికారులు సరైన వివరణ ఇవ్వకుండా రకరకాల కారణాలు చెబుతూ తుది ఫలితాన్ని ఏకపక్షంగా ప్రకటించారని సబీన్ ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ లెక్కింపు ఆధారంగా ప్రకటించిన రాజేష్ కుమార్ విజయాన్ని తక్షణమే రద్దు చేయాలని సబీన్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో తమకు న్యాయం జరగకపోతే, త్వరలోనే ఉన్నత న్యాయస్థానాన్ని (హైకోర్టు) ఆశ్రయించి ఎన్నికల పిటిషన్ దాఖలు చేస్తానని ఆయన స్పష్టం చేశారు.కాగా టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యే గెలుపును వ్యతిరేకిస్తూ అధికార పక్షం అభ్యర్థి న్యాయ పోరాటానికి సిద్ధం కావడం చర్చకు దారి తీసింది.

హర్ముజ్ జలసంధి సమీపంలో కూలిన అపాచీ హెలికాప్టర్

ఢిల్లీ: అమెరికా సైనిక చరిత్రలో ఒక నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. హర్ముజ్ జలసంధి సమీపంలో ప్రమాదవశాత్తూ సముద్రంలో కూలిపోయిన ఆర్మీ అపాచీ హెలికాప్టర్ సిబ్బందిని ఒక మానవరహిత డ్రోన్ బోట్ సురక్షితంగా రక్షించింది. విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న సైనిక సిబ్బందిని కాపాడేందుకు ఇటువంటి మానవరహిత నౌకను వినియోగించడం ఇదే తొలిసారి కావడం విశేషం. సోమవారం ఒమన్ తీరానికి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హెలికాప్టర్ కూలిపోవడంతో సముద్రంలో చిక్కుకున్న ఇద్దరు పైలట్లు సుమారు రెండు గంటల పాటు సాయం కోసం నిరీక్షించారు. ఆ సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్న 'కార్సెయిర్' అనే అటానమస్ డ్రోన్ బోట్ వారిని గుర్తించి, సురక్షిత ప్రాంతానికి చేరింది. అనంతరం అక్కడి నుంచి వారిని హెలికాప్టర్‌లో తరలించారు. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన 'కార్సెయిర్' డ్రోన్ బోట్‌ను టెక్సాస్‌కు చెందిన 'సరోనిక్ టెక్నాలజీస్' అనే సంస్థ రూపొందించింది. భారత సంతతికి చెందిన ఇంజినీర్ వైభవ్ ఆల్టేకర్‌తో పాటు మరికొందరు కలిసి 2022లో ఈ సంస్థను స్థాపించారు. గంటకు 35 నాట్ల వేగంతో ప్రయాణించగల ఈ అత్యాధునిక డ్రోన్లను బహ్రెయిన్ కేంద్రంగా పనిచేస్తున్న యూఎస్ నేవీకి చెందిన 'టాస్క్ ఫోర్స్ 59' పర్యవేక్షిస్తోంది. వైభవ్ ఆల్టేకర్ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం సరోనిక్ టెక్నాలజీస్ లో అటానమస్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ విభాగానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు. అటానమస్ సిస్టమ్స్, మారిటైమ్ టెక్నాలజీ రంగాల్లో నిపుణుడైన వైభవ్.. గతంలో రాయల్ ఆస్ట్రేలియన్ నేవీకి చెందిన 'ఘోస్ట్ షార్క్' డ్రోన్ సబ్ మెరైన్ ప్రాజెక్టులోనూ పనిచేశారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి..
మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం!



హైదరాబాద్: రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నేతలు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో తాను ఒకడినని నిరూపించుకున్నారు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. యువత, క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఆయన ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. మినీ స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని కేటాయిస్తూ బుధవారం అధికారికంగా డిజిటల్ సంతకాలు చేశారు. గతంలో వీపనగండ్ల మండల పర్యటనకు వెళ్లిన సమయంలో.. అక్కడ స్థానిక యువత, క్రీడాకారులు తమకు ఒక మినీ స్టేడియం కావాలని మంత్రి జూపల్లిని అభ్యర్థించారు. వారి కోరికపై సానుకూలంగా స్పందించిన మంత్రి, స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని ఇస్తానని నాడు మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ.. వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 532/ఆ లో తన పేరిట ఉన్న 4 ఎకరాల భూమిని క్రీడాకారుల అభివృద్ధి కోసం అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ భూ బదిలీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. వీపనగండ్ల మండల తహశీల్దార్ లాగిన్ ద్వారా నిర్వహించిన ఈ ఆన్‌లైన్ ప్రక్రియలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా డిజిటల్ సంతకం చేసి భూమిని ప్రభుత్వానికి బదిలీ చేశారు. మంత్రి కేటాయించిన ఈ నాలుగు ఎకరాల భూమి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.1.50 కోట్లకు పైగానే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ చారిత్రాత్మక భూ బదిలీ ప్రక్రియకు సాక్షులుగా కాంగ్రెస్ నాయకుడు మునిగొండ గోపి, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ డిజిటల్ సంతకాలు చేశారు. మంత్రి తీసుకున్న ఈ ఉదార నిర్ణయంపై వీపనగండ్ల మండల ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మినీ స్టేడియం అందుబాటులోకి వస్తే.. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ గల యువకులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఒక గొప్ప వేదిక లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర.. నెహ్రూ రికార్డు బ్రేక్



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఒక అరుదైన మైలురాయిని అందుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు నిరవధికంగా సేవలు అందించిన ప్రధానిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. బుధవారం నాటికి ప్రధానిగా 12 ఏళ్ల (4,399 రోజులు) పదవీకాలాన్ని మోదీ పూర్తి చేసుకున్నారు. 1952లో దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత నెహ్రూ పదవీకాలాన్ని (4,398 రోజులు) ఈ పోలికకు ప్రామాణికంగా తీసుకున్నారు. ఇందిరా గాంధీ 14 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేసినప్పటికీ, ఆమె పదవీకాలం నిరంతరాయంగా కొనసాగలేదు. దీంతో 2014, 2019, 2024లలో వరుసగా మూడుసార్లు చారిత్రక విజయం సాధించి, నిరవధికంగా ప్రధానిగా కొనసాగుతున్న నేతగా మోదీ నిలిచారు. ఈ చారిత్రక ఘనతను, ఎన్డీఏ ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకోవడాన్ని పురస్కరించుకుని బుధవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు 22 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఎన్డీఏ ఒక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ విధానాలు, రాజకీయ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. మోదీ హయాంలో కొత్త పార్లమెంట్ భవనం, సెంట్రల్ విస్టా, కర్తవ్య పథ్, వందే భారత్ రైళ్లు, స్టాట్యూ ఆఫ్ యూనిటీ, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే.

మానవత్వం చూపించాల్సిన చోట అమానవీయంగా ప్రవర్తిస్తారా?

మొదటి పేజీ తరువాయి

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది. ఈ విషయంలో గట్టిగా పోరాటం చేశాం. ప్రైవేటీకరణ వద్దని ప్రధాని మోదీకి రెండు లేఖలు రాశాం.(2021 ఫిబ్రవరి 6, మార్చి 9న రాసిన నాటి లేఖలను ఆయన చదివి వినిపించారు). ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం అని గుర్తు చేశారాయన. మా ప్రభుత్వం దిగిపోయే నాటికి 28 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కానీ, ఈ రెండేళ్లలో 10,500 మందిని తొలగించారు. 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. వీఆర్ఎస్ పేరుతో 1,800 మందిపై ఒత్తిడి చేశారు. మొత్తంగా.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సంఖ్యను 16 వేలకు కుదించారు.

కూటమి హయాంలో.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది. నాలుగు నెలల జీతాలు బకాయిలు పెట్టారు. ఉద్యోగుల జీతాలకు ప్రొడక్షన్‌కు లింకు పెట్టారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఉద్యోగుల క్వార్టర్స్‌లో యూనిట్ విద్యుత్‌కు 50 పైసలే చార్జ్ చేసేవాళ్లం. కూటమి వచ్చాక యూనిట్‌కు రూ.8.50పైసలకు పెంచారు. ఉద్యోగుల్ని క్వార్టర్స్‌ను వదిలిపోయేలా చేశారు. బోనస్, మెడికల్ ఫెసిలిటీస్ ఏం లేవు. ప్యాకేజీ ఇచ్చామని కూటమి పెద్దలు చెబుతున్నారు. అది మెయింటెనెన్స్ కోసం కాదు.. బలవంతంగా బయటకు పంపేందుకు ఇచ్చిన ప్యాకేజీ. ఉద్యోగుల బాగోగుల కోసం ఏ ప్యాకేజీ ఇవ్వలేదు అని వైఎస్ జగన్ అన్నారు.

ఇంత దారుణమా?

స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి ఉద్యోగులు కారణం కాదు. లిక్విడ్ మెటల్ బ్లాస్ట్ అవ్వడంతోనే జరిగింది. కానీ, కేంద్ర, రాష్ట్రాలు స్పందిస్తున్న తీరు దారుణం. 14 నెలల కిందట ఇదే తరహాలో ప్రమాదం జరిగింది. పెంటయ్య అనే కార్మికుడు మరణించాడు.



నెలలోపే ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చారు. ఇప్పటి వరకు పరిహారం కూడా ఇవ్వలేదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు అని జగన్ గుర్తు చేశారు. అధికారుల్ని అడిగితే ఫైల్ పోయిందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది.

నువ్వు ఇచ్చింది ఏందయ్యా బోడే? లోకేష్ పై జగన్ ఫైర్

లోకేశ్ అసలు మనిషేనా?

ఇంత ప్రమాదం జరిగితే.. ఇలాంటి సమయంలో మానవత్వం చూపించాలి. చంద్రబాబు నాయుడు తనయుడు, మంత్రి లోకేశ్ దారుణంగా మాట్లాడారు. నిన్న ఆయన మాటలు చూస్తే ఆశ్చర్యం వేసింది. లోకేశ్ లాంటి మనుషులు కూడా ఉంటారా? అనిపించింది. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏం పరిహారం ఇస్తారో చెప్పమంటే కూడా స్పందించలేదు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాద బాధితులకు పరిహారం విషయంలో మంత్రి నారా లోకేష్ చాలా విచిత్రంగా మాట్లాడాడు. ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు మొత్తం రూ.1.72 కోట్లు వస్తాయని చెబుతున్నావు. అది రెగ్యులర్‌గా వచ్చేది. 'బోడి' మీరిచ్చేది ఏమిటి? మరి ప్రభుత్వం నుంచి ఏం ఇస్తున్నట్లు? ఆ రూ.1.72 కోట్లు అది వారి హక్కు. ఇంకా ఉద్యోగులకు రావాల్సిన గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, రిస్క్ ఇన్సూరెన్స్.. అన్నీ కలిపి రూ.1.45 కోట్లు వస్తాయి. మరోవైపు సంస్థ తన వంతుగా రూ.25 లక్షలు ఇస్తుంది. ఇంకా ప్రధాని సహాయనిధి నుంచి రూ.2 లక్షల చొప్పున వస్తుంది. మరి 'బోడి' రాష్ట్ర ప్రభుత్వం ఏమిస్తోంది. మీకు మీరుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. వాళ్లకు హక్కుగా వచ్చేది వస్తోంది తప్ప, రాష్ట్ర ప్రభుత్వంగా మీరు ఇస్తున్నది ఏమీ లేదు.

మీరు ఇవ్వకుంటే.. మేమొచ్చాక ఇస్తాం

గతంలో.. వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ తరహాలోనే ఫ్యాక్టరీ ప్రమాదం జరిగినప్పుడు స్పాట్‌లో రూ.కోటి రూపాయల పరిహారం అందించాం. బాధిత కుటుంబాలకు తక్షణమే ఆదుకున్నాం. మరి ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వ స్పందిస్తున్న తీరు దారుణంగా ఉంది. బాధితులకు రావాల్సినవి కాకుండా మీరు ఏం చేస్తున్నారు?. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి ప్రకటించలేదు. కేంద్రం, పీఎం రిలీఫ్ ఫండ్ నుంచే పరిహారం ప్రకటించారంతే. స్టీల్‌ప్లాంట్ బాధితులకు కూటమి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. బాధిత కుటుంబాలకు ఉద్యోగం కూడా ఇవ్వాలి. చంద్రబాబు ప్రభుత్వం ఆ పని చేయకుంటే.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పరిహారం మేమే అందిస్తాం అని వైఎస్ జగన్ ప్రకటించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదం..
24 గంటల్లోనే చెప్పిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

అమరావతి: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపుతూనే ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 9కి చేరింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పైడిరాజు అనే మరో ఉద్యోగి ఇవాళ ఉదయం ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ప్లాంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలు వేగంగా అమలవుతున్నాయి. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు గడవకముందే మంత్రి లోకేశ్ చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం కింద రూ. 25 లక్షల చొప్పున చెక్కులను స్వయంగా అందించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు, క్షతగాత్రులకు రూ. 10 లక్షలు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. దీనికి అదనంగా రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి అన్ని ప్రయోజనాలు కలిపి రూ. 1.72 కోట్లు, ఒప్పంద ఉద్యోగి కుటుంబానికి రూ. 45 లక్షలు అందుతాయని వివరించారు. మృతుడు శాశ్వత ఉద్యోగి అయినా, ఒప్పంద ఉద్యోగి అయినా వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని, వారి పిల్లల చదువుల బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ఉక్కుశాఖ ఇప్పటికే త్రిసభ్య కమిటీని నియమించింది. బొకారో సెయిల్ డైరెక్టర్ ప్రియరంజన్ నేతృత్వంలోని ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించింది. మరో రెండు రోజుల పాటు విశాఖలోనే ఉండి ప్రమాదానికి గల కారణాలను శోధించనుంది. ఈ దుర్ఘటన కారణంగా స్టీల్‌ప్లాంట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. రెండు రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోవడంతో సుమారు రూ. 100 కోట్లు, యంత్ర పరికరాలు దెబ్బతినడం వల్ల మరో రూ. 20 కోట్లు, మొత్తంగా రూ. 120 కోట్లకు పైగా నష్టం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎస్ఎంఎస్-1లోని ఒక మిషన్ ఆగిపోగా, మిగిలిన ఐదు మిషన్లతో ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఏపీ రాజధానిలో కీలక పరిణామం..
అమరావతిలో రూ.1235 కోట్లతో కేంద్రం భారీ ప్రాజెక్ట్

మొదటి పేజీ తరువాయి



అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.1,234.91 కోట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే బడ్జెటరీ మద్దతు ద్వారా భరించనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుంది. ఇప్పటికే ప్రీ-బిడ్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, టెండర్ పత్రాల రూపకల్పన ప్రక్రియ పురోగతిలో ఉందని కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాజధాని అమరావతిలో కేంద్రం చేపడుతున్న మొట్టమొదటి జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (జీపీఆర్ఏ) ప్రాజెక్ట్ ఇదే కావడం గమనార్హం. మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో ఈ జీపీఆర్ఏ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా 11 నివాస టవర్లను ఏర్పాటు చేసి, టైప్-II నుంచి టైప్-VI వరకు వివిధ కేటగిరీలలో మొత్తం 1,504 ఫ్లాట్లను నిర్మిస్తారు. ప్రాజెక్టులో భాగంగా 1,972 కార్లు పార్క్ చేసుకునేలా బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. ఈ ప్రాజెక్టు మొత్తం నిర్మాణ విస్తీర్ణం 31.30 లక్షల చదరపు అడుగులుగా ఉంది. ప్రాజెక్ట్ లక్ష్యాలు.. ప్రయోజనాలు

అమరావతిలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి తగిన నివాస సౌకర్యం కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. కార్యాలయాలకు సమీపంలోనే నివాసం ఉండటం వల్ల ఉద్యోగుల నైతిక స్థైర్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని ప్రక

పశువుల వ్యాధుల నివారణకు ఉచిత టీకాలు తప్పనిసరి

పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం,

పశువులవ్యాధుల నివారణకు రైతులు తప్పనిసరిగా ఉచిత టీకాలు వేయించాలి,

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ,నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బావాజీపల్లి గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు టీకాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. పశుసంపదను అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఉచిత టీకాల కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో పాడి పశువులు, గేదెలకు లంపీ స్కిన్ వ్యాధి (గ్రాణ), గొంతువాపు వ్యాధి జబ్బవాపు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు వేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకలలో ప్రాణాంతకంగా మారే చిటుక రోగం (జు) నివారణకు ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్య అధికారులు గ్రామంలోని పశువులను పరిశీలించి టీకాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., పశుసంపద రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారమని, పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని అన్నారు. లంపీ స్కిన్ వంటి వైరల్ వ్యాధులు పశువుల ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు ఆర్థిక నష్టాలకు దారితీస్తాయని వివరించారు. అందువల్ల ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను ప్రతి పశువుకు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో టీకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పశువులకు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య అధికారులకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. వ్యాధుల నివారణలో రైతుల సహకారం అత్యంత అవసరమని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పశు సంపదను సంరక్షించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులు టీకాల ప్రాముఖ్యత, వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. జ్ఞాన శేఖర్ , మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది తిరుపతయ్య, ఖాదం, యాదగిరి, శాంతయ్య, గోపాలమిత్రులు జగ్జీవన్, స్వామి గ్రామ పెద్దలు, పాడి రైతులు, గొర్రెల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ అధికారులపై దౌర్జన్యం సారి కాదు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 10 : మండలంలో అధికార పార్టీ ముసుగులో ఎమ్మెల్యే అనుచరులమంటూ అక్రమ మట్టి తోలకం దందా చేయడమే కాకుండా అడ్డు చెప్పిన అధికారులపై దౌర్జన్యానికి పాల్పడటం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర తీవ్రంగా ఖండించారు . బుధవారం నాడు మండల కేంద్రంలో మాట్లాడుతూ గోదాం నిర్మాణం పేరుతోపకృతి ఓనర్లను దెబ్బతీసే పద్ధతిలో ఒకవైపు గుట్టకిందగుంపు గంగాదేవి గుట్ట మట్టిని , మరోవైపు కొత్తతండా పంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తోలకం దందాల కి పాల్పడుతున్న తీరు అధికార పార్టీ అండదండలతో, ఎమ్మెల్యే అనుచరులమంటూ అడ్డు చెప్పిన అధికారుల పై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని అన్నారు. మంగళవారం మండల పరిధిలో కొత్తతండా గ్రామం అక్రమ మట్టి తోలకం పై విచారణకు వెళ్ళిన సింగరేణి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ), జిపిఓ ఇతర అధికారులపై దౌర్జన్యానికి పాల్పడి , కారు తాళాలు లాక్కొని అధికారులను నిర్బంధించిన తీరు అక్రమ దారుల ఆగడాల పెట్టెపోతున్నా పోతున్నాయి అనడానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు . సంబంధిత విషయంపై సమాచారం తెలిసిన పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి దౌర్జన్యానికి పాల్పడిన వారి నుండి కారు తాళం ఇప్పించి వెనుతిరిగి వచ్చారు తప్ప దౌర్జన్యాన్ని పాల్పడిన వ్యక్తులను, అక్రమ మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గాని స్టేషన్ తీసుకురాలేదు అంటే అక్రమాల వెనకాల అధికార పార్టీ అండదంటలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు . తక్షణం మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి రవాణా దందా ను నిలుపుదల చేయుటకు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వారు తెలిపారు , లేనియెడల అక్రమ మట్టి దందా నిలుపుదలపై పర్యావరణం పక్కతిని కాపాడుకొనుటకు మండల వ్యాప్తంగా ప్రజలని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్త తండాలో రెవిన్యూ అధికారులపై దౌర్జన్యం పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలపై చర్యలే కాదు అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనుచరులశీ అని చెప్పుకునే వారి కైనా ఓకే నాయం ఒకే చర్య ఉంటుందని అని పోలీస్ శాఖ నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజ్జా రామారావు , తలారి దేవప్రకాష్ , వడ్డే అజయ్ బాబు , బానోత్ బన్సీలాల్ , కేసగాని ఉపేందర్ , అజ్మీర శోభన్ , సీతారాములు , రామ్మూర్తి, సైదులు , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా

ముగిసిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" వార్డు సభలు

నగరాభివృద్ధికి ప్రజల సూచనలే మార్గదర్శకం -- మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10.(లోకల్ గైడ్).రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక వార్డు సభల కార్యక్రమం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేడు నాల్గవ , చివరి విడత వార్డు సభలతో విజయవంతంగా ముగిసింది. చివరి విడతలో భాగంగా డివిజన్ నెంబర్లు 11, 31, 32, 33, 34, 35, 36, 37, 41, 43, 47, 48లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించగా, ప్రజలు, కార్పొరేటర్లు, వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర, మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా నగర ప్రజల అభిప్రాయాలు, అవసరాలు, సమస్యలు అభివృద్ధి సూచనలను నేరుగా తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రజల సహకారం, భాగస్వామ్యంతో నిర్వహించిన వార్డు సభలు నగరాభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. వార్డు సభలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026, ఫోర్ వే వేస్ట్ సెగ్రిగేషన్, "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కింద వర్షపు నీటి సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రైనేజీల నిర్వహణ, నిరంతర తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ, రహదారులు , వీధి దీపాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, హరితహారం , పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి వార్డులో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు సూచనలు స్వీకరించారు. అందిన ప్రతిపాదనలను నమోదు చేసి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో నాలుగు విడతలుగా నిర్వహించిన వార్డు సభలు విజయవంతంగా పూర్తికావడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గౌరవ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు , నగర ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సూచనలు, అభిప్రాయాలు మరియు అవసరాలను సమగ్రంగా పరిశీలించి భవిష్యత్ నగరాభివృద్ధి ప్రణాళికల్లో పొందుపరుస్తామని, ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు."ప్రజలతో కలిసి -- ప్రజల కోసం -- ప్రజల అభివృద్ధే మా లక్ష్యం" అనే భావనతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు.

రేగులగూడెం గ్రామపంచాయతీ లో గ్రామ సభ

పలు అభివృద్ధి పనులకు నాంది - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

సర్పంచ్ వీసాం మోతీ వీరాస్వామి , జిల్లా నాయకులు సొసైటీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 10 : మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ లో గ్రామ సభను సర్పంచ్ వీసాం మోతీ వీరాస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలంలో గ్రామ పంచాయతీ ప్రజలు విష జ్వరాల భారిన పడకుండా, పారిశుధ్య పనుల్లో పంచాయతీ సిబ్బంది ముందస్తు గానే నిమగ్నమై ఉండాలని, డ్రైనేజీ లో చెత్త చెదారం, మురుగు నీరు నిల్వ ఉండకుండా తాగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామ పంచాయతీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , సొసైటీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అనీ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అడుగు జాడల్లో నడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో మరింత బలోపేతం చేస్తూ, సర్కార్ ప్రవేశ పెడుతున్న ప్రతీ ఒక్క సంక్షేమ పథకాలను హార్తులైన ప్రతీ ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నాం అన్నారు. అలాగే రెండోవ విడత ఇందిరమ్మ ఇండ్లను హార్తులైన లబ్ధిదారులకు అందేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ అవుల సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. రవి కుమార్ ,పంచాయతీ పాలకవర్గం సభ్యులు , ఏ యన్ ఎం , పంచాయతీ సిబ్బంది , అంగన్వాడీ టీచర్ , ఆశవర్కర్ , గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సమాచారం ఇచ్చిన వారికి రూ.5,116 బహుమతి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్



ములుగు : లోకల్ గైడ్ : జిల్లా ఎస్పీ శ్రీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. గంజాయి కేసుల్లో అరెస్టై కోర్టు ద్వారా శిక్ష పొందిన నలుగురు వ్యక్తులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి వారి చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం అందించిన వారికి రూ.5,116 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో మార్పు సాధ్యమేనని, గత తప్పిదాలను పునరావృతం చేయకుండా సమాజానికి ఉపయోగపడే మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా, జీవితంలో సానుకూల మార్పుకు ఇది ప్రతీకగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వెలిమినేడు గ్రామ సభలో పాల్గొని రోడ్డు భద్రతపై

అవగాహన కల్పించిన డిజిపి వి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

"వేగం కాదు... ప్రాణాలతో గమ్యానికి చేరుకోవడమే ముఖ్యం".



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10. (లోకల్ గైడ్).ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో గ్రామ సభ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిజిపి టెక్నికల్ సర్వీసెస్ వి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి వి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ప్రతి కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఒక కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సభ్యుల జీవన విధానం పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. సమయం లేదనే తొందర, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రత్యేకంగా యువతలో ఓవర్ కాన్ఫిడెన్స్ డ్రైవింగ్ పెరుగుతోందని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల మరణాల శాతం అధికంగా ఉంటోందని తెలిపారు. అధిక వేగం, తప్పు దారిలో వాహనాలు నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా 90 శాతం ప్రమాదాల్లో తీవ్ర గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు. "వేగంగా వెళ్లడం ముఖ్యంకాదు -- ప్రాణాలతో గమ్యస్థానానికి చేరుకోవడమే ముఖ్యము" అని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పేర్కొంటూ, ఆ సమయంలో బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స నిమిత్తం రూ.1,50,000 వరకు క్యాష్‌లెస్ చికిత్స అందించే విధానంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్డు సేఫ్టీ ద్వారా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ పలు చర్యలు చేపట్టిందన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో 2023 సంవత్సరంలో ప్రమాదాల ద్వారా 16 మంది మరణించగా, 2024లో 13 మంది, 2025లో 9 మంది, ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం ఇద్దరు మాత్రమే మరణించారని తెలిపారు. రోడ్లలోని లోపాలను గుర్తించి సరిచేయడం, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఇంజనీరింగ్ మార్పులు, రోడ్డు మరమ్మత్తులు, హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, లైటింగ్ వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. "ప్రమాదం ఎప్పుడు, ఎలా జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమవుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నేర్చుకోవాలి" అని ఎస్పీ సూచించారు. మన తప్పు వల్ల ఇతరులు ఇబ్బంది పడకూడదనే సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.అనంతరం వెలిమినేడు గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా రోడ్డు ప్రమాదాల నివారణకు సామాజిక బాధ్యతగా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఇకపై గ్రామంలో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని గ్రామస్థులతో కలిసి తీర్మానం చేశారు. కార్యక్రమం అనంతరం డ్రైవర్ల, గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని డిజిపి, ఎస్పీ సందర్శించి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐలు రవి కుమార్, విష్ణు, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలు, యువత, డ్రైవర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రైతులు పంట మార్పిడి ఎరువుల నియంత్రణ పాటించాలి ..

--- పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉన్నత చదువులు చదివించాలి :

---- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి..

ప్రతి ఒక్కరూ ఐదు చెట్లు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి :

----- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..





వనపర్తి లోకల్ గైడ్ జూన్ 10:(అంబటి స్వామి ప్రతినిధి)రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి చెప్పారు. బుధవారం గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సభకు మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలం నివారణ, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి గ్రామసభ తిరుమలపురం గ్రామంలోనే నిర్వహించడం జరిగిందని, చివరి గ్రామ సభను కూడా మన గ్రామంలోనే నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇటీవల రెండు రోజులు పాలమూరు జిల్లాలో పర్యటించి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. నీటిని అందించడం ద్వారా గ్రామాలను సస్యశ్యామల చేయవచ్చని ఉద్దేశంతో సీఎం చేస్తున్నారన్నారు. రైతులు వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించుకోవాలన్నారు. ఎరువులు అత్యధికంగా వినియోగించడం వల్ల భూములలో సారవంతం తగ్గి భవిష్యత్తులో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఎరువులు మోతాదుకు మించి వినియోగించకుండా జాగ్రత్త పడాలి అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం కోసం ప్రతి ఒక్కరూ 5 చెట్లు నాటాలని సూచించారు. అంతేకాకుండా చెట్లను నరికి వేయడం కూడా ఆపాలని సూచించారు. కరెంటు, నీటిని వృధా చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో మద్యపాన నిషేధాన్ని అమలు పరచాలని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఐటిఐ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ వంటి నూతన కోర్సులను అందుబాటులోకి వచ్చిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ..... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి గ్రామసభ తిరుమలపురం గ్రామంలోనే నిర్వహించడం జరిగింది, చివరి గ్రామ సభను కూడా గ్రామంలోనే నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధి హామీ కింద గ్రామస్థులు అందరూ తమ ఇళ్ల వద్ద పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని, ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని , తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు. అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయకుండా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయని , ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు. అందరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. రైతులు పంటమార్పిడి విధానాలు అవాలంభించాలని సూచించారు. సన్న రకం వరిని వేయడానికి మొగ్గ చూపించాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణపైన కూడా అవగాహనా కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా తిరుమలాపూర్ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. గ్రామసభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జ్యోతి గోపాల్, నాయకులు యాదయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి మూజహిద్, మండల స్థాయి అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డీఈవోకు వినతి



ములుగు : లోకల్ గైడ్ :ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా డీఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి దోపిడీ చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ విద్యా సదుపాయాలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజకుమార్, నారా దిలీప్, కుమార్, ప్రవీణ్, నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గాదెపాడు ఎం పీ యు పి ఎస్ స్కూల్ ను
తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ అశోక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 10 : మండలంలోని గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎం పీ యుపిఎస్ స్కూల్ నీ సింగరేణి మండల స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైనా అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ , సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది . స్కూల్స్ లో ఉన్న మౌలిక వసతులను చెక్ చేయడం జరిగింది , స్కూల్ కి అవసరమైనటువంటి వాటి మౌలిక వసతుల గురించి క్షుణ్ణంగా పరిశీలించి , మంచినీటి వసతి , పిల్లలు వెళ్లే మరుగుదొడ్ల మరమ్మతులు , స్కూల్ తరగతి గదులలో కల్పించాల్సినటువంటి మౌలిక వసతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి స్పెషల్ ఆఫీసర్గా స్కూల్స్ విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వనున్నారు. త్వరలోనే ప్రభుత్వం ఈ యొక్క రిపోర్ట్ను చూసి స్కూల్స్ కి చేయవలసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకి తగిన నిధులు మంజూరు చేస్తుందని స్పెషల్ ఆఫీసర్ అశోక్ సర్పంచ్ రంజిత్ కుమార్ కు వివరించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం.మల్లేశ్వరరావు ,ఉపాధ్యాయులు మంగీలాల్ , కిషన్ , మురళి , కృష్ణవేణి పాల్గొనడం జరిగింది.

హెల్మెట్ లను అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి (లోకల్ గైడ్) జూన్ 10ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం బిక్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలు తీరును గ్రామస్థులతో కలిసి సమీక్షించారు. గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో నాలుగు



దఫాలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఉన్న పూరి గుడిసెలను గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 పూరి గుడిసెలను గుర్తించినట్లు తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడం, డబుల్ ఓటర్ల పేర్లను తొలగించడం జరుగుతోందని పేర్కొన్నారు.జన సంరక్షణ -- మన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 36 వేల కందకాలను తవ్వడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, రైతులకు ఆయిల్ పామ్ సాగుపై విస్తృత అవగాహన కల్పించి, పంట విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు"అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి నర్సింహా రెడ్డి, అదనపు కలెక్టర్ వీఎ గిరి, గ్రామ సర్పంచ్ రేఖ, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10. (లోకల్ గైడ్).నల్గొండ జిల్లా అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లాఉన్నతాధికారులతో సమీక్షనిర్వహించారు.సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల అభివృద్ధి, ధాన్యం సేకరణ తదితర అంశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని, నార్మెట్పల్లి ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

ఉపాధ్యాయుల సంక్షేమము పి ఆర్ టి యు ధ్యేయం

సాయికుమార్ కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి



నారాయణపేట జూన్ 10: ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పి ఆర్ టి యు పని చేస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలోని గండీడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువ ఉపాధ్యాయులు సాయికిరణ్ ఎస్జీటీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పల్లేర్ల మద్దూరు మండలం స్వగ్రామమైన కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలోని వారి కుటుంబాన్ని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు వై జనార్దన్ రెడ్డి పి వెంకట్ రెడ్డి పరమార్శించి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా పి ఆర్ టి యు సంక్షేమ నిధి నుండి 1 లక్ష రూపాయల చెక్కును సాయికిరణ్ కుటుం బానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారము కోసం కృషి చేస్తూనే ఆపత్కాలంలో ఉపాధ్యాయుల కుటుంబాల కు అండగా ఉండాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆలోచన నుండి వచ్చిన సంక్షేమనీది ద్వారా వారి కుటుంబాలకు లక్ష రూపాయలు అందజేయ డం జరిగిందని అన్నారు ఇప్పటివరకు దురదృష్టవ శాత్తుగా నారాయణపేట జిల్లాలో అకాల మరణం చెందిన ఆరుగురు ఉపాధ్యా యుల కుటుంబాలకు ఈ సంవత్సరము ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయలను అంద జేయడం జరిగిందని అన్నా రు.ఉపాధ్యాయుల అపరి స్మృతి సమస్యలను ప్రభు త్వము పరిష్కరిస్తాము అని చెప్పడం వల్ల జేఏసీ అధ్వ ర్యంలో జరగవలసిన ఉద్య మ కార్యచరణ కొంత వాయి దా వేయడం జరిగిందని కానీ ప్రభుత్వము త్వరితగతిన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఉద్యోగ ఉపాధ్యాయు లలో అసహనం పెరుగుతుం దని ఇది తీవ్రమైన ఉద్యమ రూపంలోకి మారకముందే ప్రభుత్వము వెంటనే అన్ని రకాల సమస్యలను పరిష్క రించాలని, ముఖ్యంగా పి ఆర్ సి ,డి ఏ లు పెండింగ్ బిల్లులు హెల్త్ కార్డులపై స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యా యులు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రభుత్వం అనుకున్నా లక్ష్యాలు నెరవేరుతాయని వారు సూచించారు ప్రభుత్వము సర్వీస్ రూల్స్ రూపొందించి అన్ని రకాల ప్రమోషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో మద్దూర్ మండల విద్యాధికారి జి.జనార్దన్ రెడ్డి,భూమా బహర్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు రాజేందర్,జిల్లా మాజీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి మద్దూర్ మండల అధ్యక్షులు భాస్కర్ ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం.రఘువీర్,దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి కోస్గి మండల అధ్యక్షులు రాజేంద్ర బాబు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఉట్కూర్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి గుండుమాల్ మండలం అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ రాష్ట్ర జిల్లాబాధ్యులుబి.మధుసూదన్,బాలకృష్ణ,రవి ప్రకాష్,కే శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,మోనే రమేష్, యువ ఉపాధ్యాయు లుభరత్,బస్వంత్,రమేష్,హరికృష్ణ,వంశీ,హరి సుధన్ రెడ్డి,పవన్, హన్మంత్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.13,000 కోట్ల "హ్యామ్" పనులకు జూన్ 17న సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన

నల్లగొండ జిల్లా కనగల్ లో సిఎం భారీ బహిరంగ సభ.

తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చే రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు శ్రీకారం.

రోడ్ నెట్వర్క్ లో రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10.రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో 'హ్యామ్' విధానంలో చేపడుతున్న 13,000 కోట్ల విలువైన రోడ్డు అభివృద్ధి పనులకు ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితెలిపారు.హ్యామ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రవేశపెట్టిందని, అదే నమూనాలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 6,300 కిలోమీటర్ల రహదారులను 34 ప్యాకేజీల్లో డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి వర్క్ ఆర్డర్లు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల అమలు కోసం తాను గత ఏడాది కాలంగా నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు.ఆ మంత్రి సీతక్క ఆధ్వర్యంలోని పంచాయతీరాజ్ శాఖ ద్వారా మరో 7,000 కోట్ల అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.జూన్ 17న సీఎం పర్యటన.ఈ నెల 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు నల్గొండ జిల్లా కనగల్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని మంత్రి తెలిపారు.నల్లగొండ జిల్లాలో రెండు ప్యాకేజీల్లోమొదటి ప్యాకేజీ. దర్వేష్పురం నుంచి గుర్రంపోడు, మల్లెపల్లి, దేవరకొండ మీదుగా దిండి వరకు సుమారు 300 కోట్లతో డివైడర్తో కూడిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మార్గంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారిని విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు.రెండవ ప్యాకేజీ. చిట్యాల నుంచి రామన్నపేట, వలిగొండ, భువనగిరి మీదుగా జగదేవ్పూర్ వరకు సుమారు 300 కోట్లతో డబుల్ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో కూడా సుమారు 300 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.తెలంగాణలోనే అతిపెద్ద బహిరంగ సభ.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా దర్వేష్పురం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాలు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అనంతరం నల్గొండలో తెలంగాణలోనే గత రెండున్నరేళ్లలో ఇదే అతిపెద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. 13,000 కోట్ల రోడ్డు అభివృద్ధి పనులతో తెలంగాణ ముఖచిత్రం మారిపోతుందని,రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గడమే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు



తెలిపారు. ఈ మార్గంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారిని విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు.రెండవ ప్యాకేజీ. చిట్యాల నుంచి రామన్నపేట, వలిగొండ, భువనగిరి మీదుగా జగదేవ్పూర్ వరకు సుమారు 300 కోట్లతో డబుల్ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో కూడా సుమారు 300 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.తెలంగాణలోనే అతిపెద్ద బహిరంగ సభ.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా దర్వేష్పురం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాలు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అనంతరం నల్గొండలో తెలంగాణలోనే గత రెండున్నరేళ్లలో ఇదే అతిపెద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. 13,000 కోట్ల రోడ్డు అభివృద్ధి పనులతో తెలంగాణ ముఖచిత్రం మారిపోతుందని,రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గడమే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సభ విజయవంతానికి ఈ నెల 13న ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు 24 గంటల పాటు కృష్ణా జలాలను అందించేందుకు 125 కోట్లతో కొత్త వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్కు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. దీనికి కూడా ముఖ్యమంత్రి పర్యటన రోజునే వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.నల్గొండ జిల్లాను తెలంగాణలోనే ఆదర్శ జిల్లాగా, నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ తో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుంది

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 10. (లోకల్ గైడ్) తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క లో 44 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నూతనంగా నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులు రేపటినుండి ప్రారంభమవుతాయని, అవసరమైతే కోటి రూపాయల వరకు ఖర్చు చేసి మంచి భవనాన్ని నిర్మిస్తామని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూను రెండవ భాషగా చేయడం జరిగిందని, సచార్ కమిటీ సిఫారసుల మేరకు ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగాలలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని, రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతో పాటు, ఏఐ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతున్నదని, ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే బొట్టు గూడా పాఠశాలలో సైతం చిన్న తరగతుల నుండే విద్యార్థులకు ఏఐ లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ ను కూడా బొట్టుగూడ పాఠశాలలా తీర్చిదిద్దుతామని మంత్రి వెల్లడించారు. ముస్లిం మైనార్టీలకు 10 కోట్ల రూపాయలతో షాదీఖానా నిర్మించనున్నామని,పట్టణ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే కార్పొరేటర్ల దృష్టికి తీసుకురావాలని, లేదంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. పేద ముస్లిం మైనార్టీలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, అలాగే ఎక్కడైనా స్థలం ఉంటే ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధానతనిస్తున్నదని అన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య, వైద్యం నినాదంతో ముందుకు వెళ్తున్న ఆర్ండ బి శాఖ మంత్రి ఆదేశాల మేరకు పేద వారందరికీ నాణ్యమైన విద్యను ,వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని, ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు, మౌలానా సిద్దికి, బషీర్, అక్బర్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.అనంతరం మంత్రి కలెక్టర్ కార్యాలయం వెనకవైపున ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు.చిన్న చిన్న మరమ్మతులన్ని పూర్తి చేసి జులై లో గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

దాతృత్వాన్ని చాటుకున్న బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్



నారాయణపేట జూన్ 10:మాగనూర్ మండలం నేరడ్గం గ్రామంలో మంగళవార రాత్రి బీజేపీ సీనియర్ నాయకుడు చెవిటి కుర్మప్ప అనారోగ్య కారణాల వలన మరణించ డం జరిగింది. వారి మరణ వార్త తెలిసి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి భాతిక కయానికి నివాళులు అర్పించి న బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్ అ కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించి 5వేల రూపాయలు అంత్యక్రియలకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన వారు కుర్మన్న ఆత్మకు శాంతి చేకూరాలని వారి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమం లో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి డ్రగ్స్ కు వ్యతిరేకంగా సందేశం ఇచ్చిన ఈగల్ ఫోర్స్



నారాయణపేట జూన్ 10:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ టీం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త అధికారు లు, విద్యార్థులు కలిసి నారా యణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవర ణలో బుధవారం మొక్కలు నాటే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్ ,మత్తు పదార్థాల బారిన పడి అనంతరం డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చిన సుమారు 20 మంది యువ కులతో కలిసి అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నివారణపై అవ గాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఆరోగ్యక రమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచిం చారు. డ్రగ్స్ నియంత్రణను తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొని ఎన్ఫో ర్స్మెంట్ అవగాహనతో డ్రగ్స్ ను నియంత్రించడం జరుగు తుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవి తానికే కాకుండా కుటుంబం, సమాజం ,దేశ అభివృద్ధికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుంద ని తెలిపారు.డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చిన యువకులు సమాజా నికి ఆదర్శంగా నిలవాలని, వారి అనుభవాలను ఇతరు లతో పంచుకుని డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహ కరించాలని పిలుపు నిచ్చారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిర క్షణతో పాటు మంచి అలవాట్లను పెంపొందిం చుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించినట్లు తెలిపారు. యువత తమ శక్తి, సామర్థ్యా లను విద్య, ఉపాధి, క్రీడలు, సమాజ సేవ వంటి సానుకూ ల కార్యక్రమాల వైపు మళ్లిం చాలని సూచించారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమా చారం తెలిసినా, ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంలో పాల్గొం టున్నట్లు గమనించినా వెంటనే టోల్ ఫ్రీ 1908 లేదా డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబ డతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ లు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు,ఆర్ ఐ విజయ్ భాస్కర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. సంపద కుమార్ సింగ్, డాక్టర్ కిరణ్ ప్రకాష్,ఆర్ ఎం ఓ రాఘవేంద ర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఆంజనేయులు, శివ శంకర్, శిరీష, ఈగల్ ఫోర్స్ టీం, అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, డి-అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..



లోకల్ గైడ్' ఖమ్మంరోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి ప్రాణాలకు రక్షణగా నిలిచే అత్యవసరమైన అంశమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలం నాయకులగూడెం గ్రామంలోని పీవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రామసభ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... రోడ్డుపై ప్రతి ఒక్కరి బాధ్యతాయుతమైన ప్రవర్తన ఎంతో మంది కుటుంబాల జీవితాలను కాపాడుతుందన్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడానికి ఇది దోహదపడుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత వహించడం, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎన్నో ప్రాణాంతక ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ను ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు పక్కన కూర్చున్న వారు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. వాహనాన్ని పరిమిత వేగంతో మాత్రమే నడపాలని, వేగం పెరిగే కొద్దీ ప్రమాదాలు జరిగే అవకాశం, వాటి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. మద్యం, మత్తు పదార్థాలను సేవించి ఎప్పుడూ వాహనం నడపకూడదన్నారు. ఇది మీ ప్రాణాలకే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లలో మాట్లాడటం, మెసేజ్ చేయడం వంటివి చేస్తే మీ ఏకాగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్, బోర్డులు, సూచికలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలన్నారు.వాహనదారులు సైతం పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ పత్రాలు ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికేట్ వెంట ఉంచుకోవాలన్నారు.ఇటీవల కూసుమంచి మండలంలో యాక్సిడెంట్ కు గురైన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు ప్రజలకు తెలియజేశారు.అదేవిదంగా ప్రమాదానికి గురై చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధర్మ తండా చెందిన జర్పుల లలిత కుమారుడు సందీప్ యాక్సిడెంట్ గురై చనిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, కూసుమంచి సీఐ ఎ. సంజీవ్ కూసుమంచి నాగరాజు తిరుమలయపాలెం జగదీష్, నేలకొండపల్లి సంతోష్, ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ స్రవంతి, దివ్య, కూసుమంచి ఎమ్మార్వో, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఏవో , ఎంఈఓ, ఆర్ ఐ బి డిపార్ట్మెంట్, ఇతర అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ కాంచారి సైదమ్మ, గ్రామ ప్రజలు విద్యార్థినులు పాల్గొన్నారు.

ఖర్గే కు మంత్రి శ్రీహరి శుభాకాంక్షలు



నారాయణపేట జూన్ 10:తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి మరో సారి రాజ్యసభకు ఎన్నికైన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ను బుధవారం రాష్ట్ర పాడి పరిశ్రమ , యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపా రు.ఖర్గే విశేష అనుభవం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత దోహదపడు తుందని మంత్రి ఆకాంక్షించారు.

మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి. కాంగ్రెస్



నారాయణపేట జూన్ 10:టీపీసీసీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో బ్లాక్ డే నని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిం చారు. ఈ సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో వారు మాట్లాడు తూ ప్రతిపక్ష పార్టీ లను పోటీ చేయనీయకుండా ఎన్నికల బరిలోనే అడ్డుకునే ధోరణి అవలంభించడం ప్రజాస్వా మ్య విలువలకు విరుద్ధమ న్నారు.మాజీ డీసీసీ అధ్య క్షులు కుంభం శివకుమార్ రెడ్డి పై 2022లో తప్పుడు ఆరోపణలతో నమోదైన కేసును, మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు కారణంగా చూపిస్తూ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, దురుద్దేశపూర్వకమైనదన్నారు. కుంభం శివకుమార్ రెడ్డి పై నమోదైన కేసులో దర్యా ప్తు అనంతరం కోర్టుకు పోలీ సులు సమర్పించిన ఫైనల్ రిపోర్టులో ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని పేర్కొన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆ మహి ళ ఈ కేసును అడ్డం పెట్టుకొ నికుంభం.శివకుమార్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ పరిహారం ఇప్పించాలని కోరుతూ మీనాక్షి నటరాజన్, ఇతరులను ప్రతివాదులుగా చేర్చారన్నారు. ఈ కేసులో మీనాక్షి నటరాజన్ కోర్టు కు వివరణ కూడా ఇచ్చారన్నా రు. ఈ కేసును అడ్డం పెట్టు కుని మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ చేయడం, బిజెపి నాయకు లు సమర్థించే ప్రయత్నం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు.కేవలం కోర్టు ప్రక్రియలో ఒక రెస్పాండెంట్‌గా మీనాక్షి నటరాజన్ ఉన్నారని, దాని ని క్రిమినల్ కేసు ఉన్నట్లుగా చిత్రీకరించడం చట్టపరంగా సరైనది కాదన్నారు. మీనాక్షి నటరాజన్ పై అసలు ఎటు వంటి క్రిమినల్ కేసే లేదన్నా రు. అయినప్పటికీ ఆమెకు పూర్తి వివరణ ఇచ్చే అవకా శం కల్పించకుండా, సహజ న్యాయ సూత్రాలను పక్క నబెట్టి నామినేషన్‌ను తిర స్కరించడం అనేక సందేహాల కు తావిస్తోందన్నారు.నామినేషన్ తిరస్కరణ చర్య ప్రతిపక్ష స్వరాన్ని అణిచివే యాలనే విష రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నా రు.ఎన్నికలు పోటీ ద్వారా గెలవాలి గానీ, పరిపాలనా వ్యవస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను పోటీ నుంచే తప్పించే ప్రయత్నాలు ప్రజా స్వామ్యాన్ని బలహీన పరు స్తాయన్నారు.ఈనాడు దినపత్రిక,పలు ఛానెళ్లలో ప్రచురితమైన కథనంలో మీనాక్షి నటరాజన్ నామినే షన్ తిరస్కరణకు కుంభం శివకుమార్ రెడ్డి కేసే కారణ మని పేర్కొనడం పూర్తిగా నిరాధారమైనది, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయ త్నంగా మేము భావిస్తున్నా మన్నారు. వాస్తవాలను ధృవీకరించకుండా ఇటు వంటి కథనాలు ప్రచురించ డం బాధ్యతాయుత జర్నలి జానికి విరుద్ధమని, ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన మీడియా సంస్థలు ఊహాగా నాలు, అసత్య ప్రచారాలు చేయడం పై సంబంధిత కథనంపై ఈనాడు యాజమా న్యం,మిగతా టీవీ ఛానెల్స్ యాజమాన్యాలు వెంటనే వివరణ ఇవ్వాలని వాస్తవాల ను ప్రచురించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ నాయకుడి ప్రతిష్టకు జరిగిన నష్టంపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్ట ణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు ఎండి.గౌస్,కోట్ల.రవీందర్ రెడ్డి,మనోహర్ గౌడ్,సతీష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూ దన్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిల రు,రాజేష్ ఘాట్, రవితేజ, వెంకు గౌడ్,ఆర్టిఏ బోర్డ్ డైరె క్టర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,సర్పంచులు వెంక టరెడ్డి,లక్ష్మణ్ నాయక్, నర్సింహా, చిట్టెం. దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,జనార్దన్ గౌడ్,అనంద్,పల్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

తరానికి ఒక్కడు... యుగా నికి ఒక్కడు... ప్రధాని మోదీ బిజెపి నాయకుడు రాజేష్



నారాయణపేట జూన్ 10:సాధారణ కుటుంబంలో జన్మించి, అసాధారణ సంకల్పంతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన మహానేత నరేంద్ర మోదీ అని మరికల్ మండల బిజెపి యువనేత రాజేష్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే అసాధ్యం అనేది లేదని తన జీవితం తోనే నిరూపించిన నాయ కుడన్నారు.నాయకులు ఎందరో వస్తారు, పోతారు. కానీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుని, దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయే నాయకులు మాత్రం అరుదుగా పుడతారన్నారు. అందుకే మోదీనీ "తరానికి ఒక్కడు... యుగానికి ఒక్కడు..." అని ప్రజలు గర్వంగా కొనియా డుతున్నారు.భారత ప్రధా నిగా అత్యధిక కాలం సేవ లందించిన నాయకుల జాబి తాలో, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 4398 రోజుల రికా ర్డును అధిగమించి, 4399 రోజులతో నూతన చరిత్ర సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, భారత ఖ్యాతిని ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ ఆయన విజయ ప్రస్థానం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన తీవ్రంగా కలిచివేసింది



లోకల్ గైడ్ ' ఖమ్మం'. ఒక వ్యక్తి అసభ్య ప్రవర్తనకు పాల్పడి, అనంతరం ఆమెను భవనం నుండి తోసివేయడం వంటి అమానవీయ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసే విషయని తీవ్ర దిగ్భ్రాంతికీ లోనయ్యారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాధితురాలి పట్ల జరిగిన ఈ దారుణ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి తుమ్మల ఒక ప్రకటనలో తెలిపారు, మైనర్ బాలికల భద్రత విషయంలో ఎలాంటి రాజీకి చోటు లేదు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ కేసులో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు కావడం సముచితమైన చర్య. దోషికి చట్టం ప్రకారం అత్యంత కఠిన శిక్ష పడేలా వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ జరిపి నిందితుడికి శిక్షపడేలా చేస్తామని పునరుద్ఘాటించారుబాధితురాలికి తక్షణ వైద్య సహాయం, మానసిక మద్దతు మరియు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని. ఆమె కుటుంబానికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారుఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో అవగాహన పెంపొందించడం, మహిళల భద్రత కోసం చట్టాల కఠిన అమలు తప్పనిసరిగా చేస్తామని తుమ్మల తెలిపారు

ధరలు పెంచిన మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10. (లోకల్ గైడ్).కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపిందని, ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు మండుటెండలను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల పెరుగుదలతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో గ్యాస్ నిలువలు పుష్కలంగా ఉన్నాయని రేట్లు పెంచే ఆలోచన లేదని చెప్పి ఎన్నికలు అయిపోగానే ఒక నెలలోనే మూడుసార్లు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడం విచారకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం ఆలపిస్తున్న విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతూ ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవాళ్లు మరింత పేదవారిగా మారుతున్నారని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసాను రెండు ఎకరాలకు పరిమితం చేయడం సరికాదని, సాగు చేస్తున్న ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం అందేలా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ సమానంగా చేరేలా చూడాలని, పక్షపాత ధోరణి అవలంబిస్తే గత ప్రభుత్వానికి ఎదురైన ప్రజా వ్యతిరేకతే ఈ ప్రభుత్వానికీ ఎదురవుతుందని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎల్-1, ఎల్-2 పేర్లతో జాప్యం జరుగుతోందన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేసి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ నుంచి మినహాయింపుకు గురైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోదంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం,ఆర్ అంజచారి,టి. వెంకటేశ్వర్లు, నల్వరాజు రామలింగయ్య తూము బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ధర్నాలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ,బి జగన్ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు నేతృత్వంలోని కళాకారుల బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆలపించిన చైతన్య గీతాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం..



లోకల్ గెడ్ ' ఖమ్మం. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలుమున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణంపారిశు ద్ధ్యం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషిస్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించాలి3.05 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఖమ్మం,ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇంట్లో కూడా అన్ని పనులను ఒకేసారి చేయలేమని, అదే విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు కొత్త ఇళ్ల మంజూరుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు.గతంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్నేరు వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రోడ్లు, డ్రెయిన్ల నాణ్యతపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే ప్రజల ఆదాయం ఆసుపత్రులకే వెచ్చించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను పరిశు భ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరం లోనూ వేగంగా అభివృద్ధి జరుగుతోందని, రోడ్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణంతో వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు.సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూలి ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మున్నేరు వరదల నేపథ్యంలో రూ.600 కోట్లతో రిటైనింగ్ వాల్ ప్రాజెక్టుకు మంత్రి కృషి చేశారని, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.వెలుగుమట్ల అర్బన్ పార్కును హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నా యని తెలిపారు. నగర సుందరీకరణ, పచ్చదనం పెంపుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి మంత్రి ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో మెరుగైన రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ప్రజా పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన అందించి ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పారిశు ద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో బాలికపై దాడి ఘటన అత్యంత హేయం: బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటాం



లోకల్ గైడ్ ' ఖమ్మం' మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారు ఖమ్మం నగరంలో ఒక బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోజు ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. ప్రతి విషయంలోనూ ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తల్లంపాడు గ్రామానికి చెందిన బాలికపై జరిగిన ఈ దాడి తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కిరాతకుడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

జర్నలిస్టు కుమారునికి చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయూత అందించిన టి.జె.ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్



ఖమ్మం జూన్ 10, లోకల్ గైడ్ : విజైవ్ కోఆర్డినేటర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జ్ కే. వెంకటేశ్వర్లు (కే. వి) కుమారునికి శస్త్ర చికిత్స కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా కమిటీ చేయూత అందించింది. కే. వి. కుమారునికి తీవ్ర అనారోగ్య సమస్య తలెత్తి వెన్నుముక్కకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు బుధవారం ఖమ్మంలో జర్నలిస్టు కెవికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా వారు స్పందిస్తూ.. టీయూడబ్ల్యూజే (టి జే ఎఫ్) జిల్లా కమిటీ బాధిత జర్నలిస్టు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహకారాన్ని ఇప్పటికే అనేకమందికి తమ యూనియన్ పక్షాన సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, నాయకులు కళ్యాణ్, జక్కుల వెంకటరమణ, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక కోర్టు తరలింపుకు అడుగులు.. పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక (లోకల్ గైడ్)జూన్ 10: దుబ్బాక కోర్టు భవనాన్ని పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో ఏర్పాటు చేసే అవకాశాలపై దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం స్థల పరిశీలన నిర్వహించారు. కోర్టు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ స్థలం అనుకూలంగా ఉందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి దూరదృష్టితో దుబ్బాకకు కోర్టును తీసుకువచ్చారని గుర్తుచేశారు. అయితే గత ప్రభుత్వ పాలకులు కోర్టు అభివృద్ధి, శాశ్వత భవన నిర్మాణంపై తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు.దుబ్బాక కోర్టును ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోయే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన ఆయన, పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో కోర్టు ఏర్పాటు కోసం రాష్ట్ర మంత్రిగారి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని చెప్పారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కోర్టు సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, అనంతల శ్రీనివాస్, ఐరేని సాయితేజ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మట్ట కిషన్ రెడ్డి, కడుదురి నరేందర్ రెడ్డి, గడిల జనార్దన్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, ఉషయ్య గారి రాజిరెడ్డి, కీసర శ్రీనివాస్, వెంకటాచారి, పిట్ల స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మారెడ్డి, సద్ది రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్.) ఆధ్వర్యంలో నిర్వహించిన "విశ్వేశ్వరయ్య లెక్చర్ సిరీస్--03'



' ఖమ్మం:లోకల్ గైడ్ :కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ క్విజ్ ఆన్ పే రోల్స్ విభాగం మరియు సాప్ పర్చేజ్ ఆర్డర్ క్రియేషన్ విభాగం లో ఖమ్మం సర్కిల్ ఉద్యోగినులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సంస్థకు గర్వకారణంగా నిలిచారు.ఖమ్మం సర్కిల్‌కు చెందిన కుమారి ఎన్. స్వాతి పేరోల్స్ విభాగంలోనూ మరియు కుమారి కె. నవ్యశ్రీ సాప్ పర్చేస్ ఆర్డర్ క్రియేషన్ కు సంబంధించిన అంశాలపై జరిగిన పోటీలో చురుకుగా పాల్గొని విశేష ప్రతిభ కనబర్చారు. వారి సాధనను గుర్తిస్తూ టీజీనపీడీసీల్ సంస్థ వారికి ప్రశంసా పత్రాలు అందజేసింది.ఈ సందర్భంగా ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఇరువురు ఉద్యోగినులను హృదయపూర్వకంగా అభినందించారు. విధి నిర్వహణతో పాటు జ్ఞాన వృద్ధి కార్యక్రమాలలో చొరవగా పాల్గొనడం అభినందనీయమని, ఇది సంస్థ పట్ల వారికున్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు.ఉద్యోగులు తమ నిత్య విధులతో పాటు సంస్థ నిర్వహించే శిక్షణా మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ఉద్యోగుల వ్యక్తిగత సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు సంస్థ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు దోహదపడతాయని స్పష్టం చేశారు.

ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత

పూడికతీత చేపట్టి నిజాంసాగర్, శ్రీరాంసాగర్ నీటి నిలువ సామర్థ్యం పెంచుతాం

కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు

మేడిగడ్డ పునరుద్ధరణకు కృషి

రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులు క్షేత్రస్థాయిలో పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్), జూన్ 10 : ఉత్తర తెలంగాణ జిల్లాలలోని సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ కు సంబంధించిన వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. 106 కోట్ల రూపాయల వ్యయంతో 7,975 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకాలను అట్టహాసంగా ప్రారంభించారు. హెలికాప్టర్ లో సిద్దాపూర్ చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్, నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, నిజామాబాద్ అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ తదితరులు హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాకోరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి, పౌర సరఫరాలకు ఎనలేని ప్రాముఖ్యత ఇస్తోందని గుర్తు చేశారు. భూసేకరణ, అటవీ అనుమతులు, ఆర్ అండ్ ఆర్ తదితర వాటి కోసం ప్రభుత్వం రూ. 5వేల కోట్లు కేటాయిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఇందులో భాగంగానే లోయర్ మానేరు, మిడ్ మానేరు డ్యామ్ లు, కడెం ప్రాజెక్టులలో నీటి నిల్వ సామర్థ్యం పెంపొందించేందుకు పూడికతీత చేపడుతున్నామని తెలిపారు. అదే తరహాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్, ఉత్తర తెలంగాణ జిల్లాలకు అత్యంత కీలకమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో కూడా పూడికతీత చేపట్టి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పెంపొందిస్తామని ప్రకటించారు. కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి లోపభూయిష్ట నిర్మాణం, డిజైన్ల వల్ల కొన్నాళ్ళకే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆక్షేపించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని, అయినప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో కట్టిన మేడిగడ్డ బ్యారేజి కొన్ని రోజులకే కూలిపోవడం జరిగిందని, కానీ నిజాం నవాబు నిర్మించిన నిజాంసాగర్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిన శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టులు మాత్రం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఎంతో గట్టిగా నిలబడి ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. కాగా, సిద్దాపూర్ రిజర్వాయర్ పనుల పూర్తి కోసం సవరించిన ప్రతిపాదనల మేరకు అవసరమైన నిధులను తప్పక కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతాంగ ప్రయోజనాలు కాపాడడమే పరమావధిగా తమ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లు కలుపుకుని 295 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. అందులో ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాల ద్వారా 145 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, 48గంటల లోపే రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తూ రూ. 35 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సైతం రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు.నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 5లక్షల కుటుంబాలలోని 3.25 కోట్ల మందికి ఒక్కొక్కరికి ప్రతీ నెల ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారు, స్థానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటగా తన నియోజకవర్గంలో జాకోరా, చందూర్ ఎత్తిపోతల పోతకాలను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో బాన్సువాడ నియోజకవర్గ రైతులు పంటలు సాగు చేస్తూ, అధిక దిగుబడులు సాధిస్తున్నారని అన్నారు. మొత్తం లక్షా 48 వేల ఎకరాలలో పంటలు పండిస్తున్నారని, 95వేల ఎకరాల ఆయకట్టుకు నిజాంసాగర్ నీరు సమకూరుతోందని తెలిపారు. 30 వేల ఎకరాలకు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు జలాలు అందిస్తున్నామని, నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో లేని మిగతా భూములకు కూడా సాగు జలాలు అందించాలనే కృత నిశ్చయంతో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలో సాగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సిద్దాపూర్ రిజర్వాయర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు, ఇంజినీర్ ఇన్ చీఫ్ శ్రీనివాస్, సీ.ఈ శ్రీదేవి, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రశాంత్, సర్పంచ్ సాయిలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి

వర్కులు తుమ్మల నాగేశ్వరరావు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలు

మున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం

పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన

సమాజ నిర్మాణానికి కృషి

స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించాలి

3.05 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, జూన్ 10:లోకల్ గైడ్ :ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇంట్లో కూడా అన్ని పనులను ఒకేసారి చేయలేమని, అదే విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు కొత్త ఇళ్ల మంజూరుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు.గతంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్నేరు వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రోడ్లు, డ్రెయిన్ల నాణ్యతపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే ప్రజల ఆదాయం ఆసుపత్రులకే వెచ్చించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరం లోనూ వేగంగా అభివృద్ధి జరుగుతోందని, రోడ్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణంతో వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు.సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మున్నేరు వరదల నేపథ్యంలో రూ.600 కోట్లతో రిటైనింగ్ వాల్ ప్రాజెక్టుకు మంత్రి కృషి చేశారని, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.వెలుగుమట్ల అర్బన్ పార్కును హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నా యని తెలిపారు. నగర సుందరీకరణ, పచ్చదనం పెంపుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో మెరుగైన రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన అందించి ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు ప్రశాంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం డీఎస్పీ లింగయ్య



నారాయణపేట జూన్ 10:గ్రామాలు ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అని నారాయణపేట డీఎస్పీ. ఎన్.లింగయ్య అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలం సింగారం గ్రామంలోని మహి ళా సమైక్య భవనంలో నిర్వ హించిన గ్రామసభకు డీఎస్పీ నల్లపు లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై అరయవ్,ఆలలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన, మహి ళల భద్రత, గ్రామ శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు.గ్రామాల్లో శాంతి భద్రతలు సక్రమంగా ఉన్న ప్పుడే ఆ గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో, చట్టా లను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిం చాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అవ గాహన కల్పించిన ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, నారాయ ణపేట జిల్లాలో కూడా వంద కు పైగా ప్రాణనష్టాలు సంభ విస్తున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదా లను గణనీయంగా తగ్గించ వచ్చన్నారు.మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్న డీఎస్పీ, అటువంటి ఘటనల్లో తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందించేం దుకు త్వరలో "మన గ్రామం--మన పోలీస్" కార్య క్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారం భించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాల యాల వద్ద పోలీస్ వాల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో గ్రామా నికి సంబంధించిన నేర సమాచారం, అత్యవసర పోలీసు ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల పెట్టె, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఫిర్యాదులు అందించే సౌక ర్యం కల్పించనున్నట్లు వివ రించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు వాల్‌ను డీఎస్పీ నల్లపు లింగయ్య, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీని వాస్‌తో కలిసి పరిశీలించా రు.మత్తు పదార్థాల నిర్మూ లనపై మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు సమాజాన్ని నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవ రైనా గంజాయి మొక్కలు పెంచినా లేదా మత్తు పదార్థాల వ్యాపారంలో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. అలాంటి వ్యక్తు లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిలిపివేయబడే అవకాశం ఉందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, అభివృ ద్ధి వైపు దృష్టి సారించాలని సూచించారు.మహిళల భద్ర తకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డీఎస్పీ పేర్కొ న్నారు. మహిళలు, బాలి కలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లపై లైంగిక వేధింపులు లేదా అత్యాచారాలకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇలాం టి ఘటనలను దాచిపె ట్టేందుకు లేదా రాజీ చేసేం దుకు ప్రయత్నించే వారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటా యని హెచ్చరించారు. ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాల ని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా బాసర ట్రిపుల్ ఐటీలో ఉచిత సీటు సాధిం చిన విద్యార్థిని కళ్యాణిని, ఆమె తల్లిదండ్రులు అంశా వతి, కుమార్లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని విద్యార్థులంద రూ ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళా సమైక్య భవనం ఆవరణలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెద్ద చెట్లు గా పెంచే బాధ్యత గ్రామ ప్రజలందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళా సమైక్య సంఘం సభ్యులు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10. (లోకల్ గైడ్). టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ కార్యాలయంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసా చారి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి , జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చిత్తశుద్ధితో పని చేస్తున్నది. అదే సమయంలో బడి ఈడు పిల్లలు ఉన్న ఆవాస ప్రాంతాలలో ఏ బడి కూడా మూతపడకుండా చూడాలని టి ఎస్ యు టి ఎఫ్ డిమాండ్ చేస్తున్నది. నల్లగొండ జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులు తాము వేతనం తీసుకుంటున్న పాఠశాల లో కాకుండా వారికి అనుకూలంగా ఉండే పాఠశాలకు డిప్యూటేషన్ల కొరకు అప్పుడే పైరవీలు ప్రారంభించారని. విద్యార్థుల అవసరం కొరకు కాకుండా, ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే, కొంతమంది ఉపాధ్యాయులకు అక్రమంగా డిప్యూటేషన్ చేయడాన్ని ఖండించారు. అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, అక్రమాలకు తావు లేకుండా, నిబంధన ప్రకారం, పాఠశాల ప్రయోజనం కొరకు, విద్యార్థుల ప్రయోజనం కొరకు మాత్రమే సర్దుబాటు ఉండాలి తప్ప ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం డిప్యూటేషన్లు చేయవద్దని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే జిల్లా విద్యశాఖ అధికారి దృష్టి కి తీసుకువస్తూ నల్లగొండ జిల్లాలో ఇష్టారాజ్యంగా, యథేచ్ఛ గా కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ల పర్వం జిల్లా విద్యాశాఖను అభాసుపాలు చేస్తున్నది. కావున వెంటనే ఈ అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, వారు వేతనం తీసుకునే పాఠశాలలోనే విధులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోగలరని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేసారు. కొందరి స్వార్థ ప్రయోజన కోసం నిబంధనలను విరుద్ధంగా చేపట్టిన అక్రమ డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేసి, ఉపాధ్యాయుల పని సర్దుబాటు, శాస్త్రీయంగా, పారదర్శకంగా మిగులుగా ఉన్న ఉపాధ్యాయులందరినీ, అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేసి, అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలని విజ్ఞప్తి చేస్తూ అలా కాకుండా కేవలం ఉపాధ్యాయుల ప్రయోజనం కొరకు మాత్రమే డిప్యూటేషన్లు ఇస్తే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆందోళన కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అనంతరం నల్లగొండ జిల్లా విద్య శాఖ అధికారి సుసిందర్ కి మెమోరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బి.అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు జిల్లా కమిటీ కన్వీనర్ లు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మంహెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీవివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన 2000 బ్యాచ్ చెందిన ఎనిమిది మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఖమ్మం జిల్లాకు ఇద్దరు , మహబూబాబాద్ జిల్లా ఒక్కరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నలుగురు, ఇంటిలిజెన్స్ ఒక్కరు బదిలీపై వెళ్ళనున్నారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా గీతం అధ్యాపకురాలు-

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, హైదరాబాద్ రీజియన్ లో నియామకం



పఠాన్ చేరు, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ను, భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీ.బీ.ఎఫ్.సీ), హైదరాబాదు రీజియన్ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది. సీ.బీ.ఎఫ్.సీ. హైదరాబాదు ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ జారీచేసిన అధికారిక ప్రకటన ప్రకారం, డాక్టర్ మైథిలి మూడేళ్ల కాలానికి లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు, ఏది ముందు అయితే అది, సలహా మండలిలో సేవలందిస్తారు. డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ఒక ప్రఖ్యాత ప్రదర్శన కళాకారిణి, విద్యావేత్త, పరిశోధకురాలు. ఆమె రెండు దశాబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్యానికి, ముఖ్యంగా మోహినియాట్టానికి అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్), దూరదర్శన్– రెండింటిలోనూ ప్యానెల్ సభ్యురాలిగా ఉన్న ఆమె, తన కళా నైపుణ్యానికి, పాండిత్యపరమైన కృషికి విస్తృత గుర్తింపు పొందారు. ఆమె విశిష్టమైన వృత్తి జీవితంలో అనేక ప్రశంసలు పొందిన ఏకపాత్రాభినయ నాటకాలు, నృత్య చిత్రాలు, 'ప్రేమ్ రాక్స్ రస; పూతప్పాట్టు, దుశాల' వంటి ప్రముఖ నాటకాలలో ప్రధాన పాత్రలు ఉన్నాయి. ప్రదర్శన కళల రంగానికి ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆమెను ప్రతిష్టాత్మక 'రుక్మిణి దేవి అరుండేల్ అవార్డు 2025'తో సత్కరించింది. తన కళాత్మక విజయాలతో పాటు, డాక్టర్ మైథిలి ఐఐటీ బొంబాయి నుంచి పిహెచ్.డి. పట్టా పొందారు. హైదరాబాదులోని గీతంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఆమె రచయిత్రి కూడా. పరిశోధన, బోధన, సృజనాత్మక అభ్యాసం ద్వారా నృత్యం, నాటకం, సాంస్కృతిక అధ్యయన రంగాలను ఆమె రచనలు ముందుకు తీసుకువెళ్తున్నాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్-ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు డాక్టర్ మైథిలి నియామకంపై హర్షం వెలిబుచ్చారు. ఇది విశ్వవిద్యాలయానికి, దాని విద్యా సమాజానికి (అకడమిక్ కమ్యూనిటీ) గర్వకారణమని వారు అభివర్ణించారు.

నేపాలీ దొంగల ముఠా చోరీ కేసును ఛేదించిన గచ్చిబౌలి పోలీసులు



సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి లోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారు. జూన్ 6వ తేదీన హిల్ రిడ్జ్ విల్లాస్‌లో నివసిస్తున్న ఓ వృద్ధ దంపతుల ఇంట్లో వారు లేని సమయంలో నేపాలీ దంపతులు చోరీకి పాల్పడ్డారు. 7వ తేదీ సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన వృద్ధ దంపతులు చిన్న విగ్రహానికి ఉన్న బంగారు గొలుసు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం 8వ తేదీ సాయంత్రం వారి కుమారుడు ఇంటికి వచ్చి తన వద్ద ఉన్న తాళంతో లాకర్‌ను తెరిచి చూడగా, సుమారు 7 నుండి 8 కిలోల బంగారు ఆభరణాలు, 1.5 కిలోల వెండి ఆభరణాలు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దర్యాప్తు బృందాలు, ఎస్ఓటీ, క్రైమ్ టీమ్స్, స్థానిక పోలీసులను రంగంలోకి దింపారు. అందు బాటులో ఉన్న ఆధారాల ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించారు. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఆరు ప్రత్యేక బృందాలను పంపడంతో పాటు నిందితుల ఫోటోలు, వివరాలను ఆయా రాష్ట్రాల పోలీసులకు అందజేసి సహకారం కోరారు. నేపాలీ గ్యాంగ్‌లను పట్టుకునేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం కూడా సహకారం అందించింది. జూన్ 9వ తేదీన గచ్చిబౌలి డివిజన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఆయన బృందం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్ జిల్లా ఉదంపూర్ ప్రాంతంలో స్థానిక పోలీసుల సహకారంతో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసింది. అరెస్ట్ అయిన వారిలో కమల్ షాహీ, అతని భార్య విమల్ షాహీ, మరో మహిళ కల్పన ఉన్నారు. నిందితులు ఇంట్లో లాకర్ పక్కనే ఉంచిన తాళం చెవిని ఉపయోగించి లాకర్ తెరిచి అందులోని ఆభరణాలను అపహరించి, తిరిగి లాకర్‌ను మూసివేసి తాళం చెవిని కూడా వెంట తీసుకెళ్లినట్లు విచారణలో ఒప్పుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచి, ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.శ్రీనివాస్, ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ గృహ సహాయకులు, కార్మికుల వివరాలను స్థానిక పోలీసుల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, ముఖ్యంగా బయటి రాష్ట్రాలకు చెందిన కార్మికుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజాప్రతినిధే భక్షకుడైతే? పేదవాడి బతుకు అరణ్యరోదనే!

అశ్వారావుపేటలో అరాచకం

తాతల నాటి అసైన్మెంట్ భూమిపై సర్వంచ్ దంపతుల కన్ను

కోర్టు ఆర్డర్లను సైతం బేఖాతరు చేస్తూ 8 ఎకరాల కబ్జాకు దౌర్జన్యం

బాధితుడు పెనుబోయిన శ్రీనుకు ప్రాణహాని?

న్యాయం చేయండి అంటూ కన్నీటి విన్నపం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :గ్రామ ప్రథమ పౌరుడిగా ఉండి, ప్రజల సమస్యలను తీర్చాల్సిన ప్రజాప్రతినిధే అధికార మదంతో కండకావరం ప్రదర్శిస్తే ఆ ఊరి పేద ప్రజలకు దిక్కెవరు? చట్టాన్ని గౌరవించాల్సిన వారే కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ దౌర్జన్యాలకు దిగితే సామాన్యుడికి రక్షణ ఎక్కడిదంటూ బాధితులు వాపోతున్న సంఘటనలు అనేకం ఇటీవల కాలంలో దర్శనమిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి అన్యాయమే అశ్వారావుపేట మండలం గుర్రాల చెరువు గ్రామంలో వెలుగుచూసింది. దశాబ్దాలుగా నమ్ముకున్న భూమిని సర్పంచ్ దంపతులు రాజకీయాధికారంతో లాక్కోవాలని చూస్తుండడంతో, ఒక పేద రైతు కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది.

దశాబ్దాల సాగు.. ప్రభుత్వ రికార్డుల్లోనూ స్పష్టం!

నారంవారిగూడెం పరిధిలోని సర్వే నంబర్ 108/35 లో గల మొత్తం 8 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం పేద కుటుంబాలకు అసైన్మెంట్ (పట్టా) భూమిగా కేటాయించిందని, బాధితుడు పెనుబోయిన శ్రీను కుటుంబం తమ తాత ముత్తాతల కాలం నుండి ఈ భూమినే నమ్ముకుని, చెమటోడ్చి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోందని, ప్రభుత్వ రికార్డుల్లోనూ, రెవెన్యూ కాగితాల్లోనూ ఇది స్పష్టంగా అసైన్మెంట్ భూమిగానే నమోదై ఉందని, చట్టప్రకారం ఈ భూమిని అమ్మడానికి గానీ, కొనడానికి గానీ ఎవరికీ హక్కు లేదని ప్రభుత్వ చట్టాలు నొక్కి వక్కాణిస్తున్నాయి.

పొలిటికల్ పవర్‌తో సర్పంచ్ దంపతుల దౌర్జన్యం!

పరిస్థితి ఇలా ఉండగా, నారంవారిగూడెం గ్రామ సర్పంచి మనుగొండ నాగమణి మరియు ఆమె భర్త ముక్కయ్యలు ఈ 8 ఎకరాల భూమిపై కన్నేశారని, ఈ భూమి మాది అంటూ కొత్త రాగం అందుకుని, తమకున్న రాజకీయ అండతో భూమిని ఆక్రమించుకోవడానికి కుట్ర పన్నారని. అంతటితో ఆగకుండా, భూమికి అసలైన హక్కుదారుడైన పెనుబోయిన శ్రీను అనే నన్ను కనీసం భూమిలోకి కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారని మీడియా ముందు వాపోయారు. ఎదిరిస్తే చంపేస్తాం అంటూ అడుగడుగునా బెదిరింపులకు దిగుతూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.

కోర్టును సైతం ధిక్కరించి వ్యవసాయం!

తమ భూమిని కాపాడుకునేందుకు బాధితుడు శ్రీను పోలీస్ స్టేషన్ చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. చివరకు న్యాయం కోసం ఆయన కోర్టును ఆశ్రయించానని, ప్రస్తుతం ఈ వివాదం కోర్టు పరిధిలో నడుస్తోందని, అయితే, సర్పంచ్ దంపతులకు చట్టం అన్నా, కోర్టులన్నా ఏమాత్రం భయం లేనట్టు ప్రవర్తిస్తున్నారని, కోర్టు ఆదేశాలను సైతం పూర్తిగా ధిక్కరించి, అదురు బెదురు లేకుండా అదే వివాదాస్పద భూమిలో దౌర్జన్యంగా వ్యవసాయం చేసుకుంటున్నారని, పెనుబోయిన శ్రీను ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక యంత్రాంగం మరియు ప్రభుత్వం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

మా ప్రాణాలకు రక్షణ లేదు

మేము తాతల కాలం నుండి ఈ భూమిని సాగు చేసుకుంటున్నాం. మాకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా కాగితాలు ఉన్నాయి. కానీ సర్పంచ్ తనకున్న అధికార బలంతో మమ్మల్ని కోర్టుల చుట్టూ తిప్పుతూ, మా భూమిని లాక్కోవాలని చూస్తున్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. కోర్టులో కేసు నడుస్తున్నా వినకుండా మాపై దౌర్జన్యం చేస్తున్నారు. మాకు సర్పంచ్ దంపతుల నుండి ప్రాణహాని ఉంది, ఉన్నతాధికారులే స్పందించి మా భూమి మాకు దక్కేలా చూడాలని బాధితుడు పెనుబోయిన శ్రీను తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు.

ఉన్నతాధికారులు స్పందించాలి

రాజకీయ అండ చూసుకుని పేద రైతు పొట్టగొడుతున్న సర్పంచ్ నాగమణి, ముక్కయ్యల అక్రమ భూకబ్జా యత్నంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి విచారణ జరపాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పొలిటికల్ పవర్‌తో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న సర్పంచ్ కుటుంబంపై కఠిన చర్యలు తీసుకుని, పెనుబోయిన శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేట్ స్కూళ్ల దోపిడీకి చెక్ పెట్టాలి..తమిళనాడు తరహా ఫీజు నియంత్రణ విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలి

-పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు కొనుగోలులో తల్లిదండ్రులకు స్వేచ్ఛ కల్పించాలి

-ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యాన్ని అరికట్టాలని..బద్దం కొండల్ రెడ్డి డిమాండ్



శేరిలింగంపల్లి, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని సామాజిక కార్యకర్త బద్దం కొండల్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులతో పాటు పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలను కూడా తమ వద్దనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వం ఇటీవల ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు ప్రత్యేక ఫీజు నిర్ధారణ కమిటీ ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి పాఠశాలల వారీగా అనుమతించబడిన ఫీజులను ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. అలాగే ప్రతి పాఠశాల తమ ఆమోదిత ఫీజు వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. తమిళనాడులో అమలులో ఉన్న ఫీజు నియంత్రణ వ్యవస్థ ప్రకారం పాఠశాలల మౌలిక వసతులు, నిర్వహణ వ్యయం, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించి మాత్రమే ఫీజులను నిర్ణయిస్తారని తెలిపారు. ఒకసారి కమిటీ నిర్ణయించిన ఫీజులు నిర్దిష్ట కాలం వరకు అమలులో ఉంటాయని, ఇష్టానుసారంగా ఫీజులు పెంచే అవకాశం ఉండదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే తరహా విధానాన్ని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని బద్దం కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను ఒకే దుకాణం లేదా పాఠశాల యాజమాన్యం సూచించిన కేంద్రాల నుంచి పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు కొనుగోలు చేయాలని బలవంతం చేయకుండా, వారికి నచ్చిన దుకాణాలలో కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలని కోరారు. విద్య వ్యాపారం కాకుండా సేవగా ఉండాలని, మధ్యతరగతి, పేద కుటుంబాలపై పెరుగుతున్న విద్యా భారం తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, అదనపు వసూళ్లపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని బద్దం కొండల్ రెడ్డి కోరారు.

ప్రముఖ జర్నలిస్టు బి.కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు

-సేవా తత్వం, మృదుస్వభావంతో అందరి అభిమానాన్ని పొందిన ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత బి.కృష్ణ..వి శ్రీహరి చారి





హైదరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రముఖ జర్నలిస్టు, సేవా తత్వరుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మృదుస్వభావి, అందరికీ ఆప్తుడైన ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత బి.కృష్ణకి జన్మదిన సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తూ జర్నలిజం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కృష్ణ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన నిబద్ధత, కృషి, ప్రజా సేవా దృక్పథం యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్ష ఈ సందర్భంగా శ్రేయోభిలాషి వి. శ్రీహరి చారి మాట్లాడుతూ.. జర్నలిస్టు బి.కృష్ణకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు, అన్ని రంగాలలో విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్న కృష్ణ జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భగవంతుని ఆశీస్సులతో సుదీర్ఘ ఆయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని వి. శ్రీహరి చారి పేర్కొన్నారు.

4,399 రోజులలో అభివృద్ధి, సంస్కరణలు, జాతీయ పునర్నిర్మాణం

-దేశ భవితను మార్చిన చారిత్రక నిర్ణయాలు..బోయిన మహేష్ యాదవ్



హైదరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గత 4,399 రోజుల కాలంలో దేశం అభివృద్ధి, సంస్కరణలు, జాతీయ సమైక్యత దిశగా ఎన్నో చారిత్రక అడుగులు వేసిందని శేరిలింగంపల్లి బీజేపీ రాష్ట్ర నాయకుడు బోయిన మహేష్ యాదవ్ పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా భారతదేశం ప్రపంచ వేదికపై మరింత బలమైన దేశంగా ఎదిగిందని ఆయన అన్నారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో నూతన శకానికి శ్రీకారం, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న భారతదేశం. ఈ సందర్భంగా బోయిన మహేష్ యాదవ్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పలు కీలక నిర్ణయాలు దేశ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు ద్వారా జమ్మూ కాశ్మీర్‌ను దేశ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంతో పాటు జాతీయ సమైక్యతను బలోపేతం చేసినట్లు తెలిపారు. అలాగే, సుమారు 500 సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభం భారతీయుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఇది కోట్లాది మంది భక్తుల చిరకాల ఆకాంక్ష నెరవేరిన ఘట్టమని పేర్కొన్నారు. డిజిటల్ రంగంలో భారతదేశం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, యూపీఐ (యుపిఐ) ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా ఎదిగి, కోట్లాది మంది ప్రజల జీవితాలను సులభతరం చేసిందన్నారు. చిన్న వ్యాపారుల నుంచి పెద్ద సంస్థల వరకు డిజిటల్ లావాదేవీలకు విస్తృత ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. పన్నుల వ్యవస్థలో సంస్కరణగా అమలులోకి వచ్చిన జీఎస్టీ (జిఎస్టి) ద్వారా "ఒక దేశం -ఒక పన్ను" విధానం సాకారమై దేశవ్యాప్తంగా వ్యాపార నిర్వహణ మరింత సులభతరమైందన్నారు. దేశ భద్రత, అంతర్గత శాంతి పరిరక్షణలో భాగంగా నక్సలిజం ప్రభావాన్ని గణనీయంగా తగ్గించే చర్యలు చేపట్టడం వల్ల అనేక ప్రాంతాలు అభివృద్ధి బాట పట్టాయని చెప్పారు. అలాగే బహిరంగ మలవిసర్జన రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజారోగ్య పరిస్థితులను మెరుగుపరిచిందన్నారు. రవాణా రంగంలో వందే భారత్ రైళ్లు దేశీయ సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచాయని, ప్రయాణికులకు వేగవంతమైన, ఆధునిక సౌకర్యాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందుతోందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విప్లవం, పారిశ్రామిక ప్రగతి, సంక్షేమ పథకాల అమలు ద్వారా దేశం సమగ్రాభివృద్ధి వైపు పయనిస్తోందని బోయిన మహేష్ యాదవ్ తెలిపారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, "వికసిత భారత్" లక్ష్య సాధనకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు స్కూలు ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన టి ఎస్ జే యు నాయకులు.



(లోకల్ గైడ్ :ప్రతి సంవత్సరం ప్రైవేటు పాఠశాలల చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు 50% స్కూలు ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కు ఈరోజు వినతి పత్రం సమర్పించారు. టీఎస్ చేయు రాష్ట్ర నాయకులు పురుషోత్తం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిర్మల్ జిల్లా టీఎస్ జేయు కార్యవర్గం ముగిసినందున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సిరిగే రమేష్, ఉపాధ్యక్షుడిగా గోగుర్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా రాహుల్ గౌడ్ ను కోశాధికారిగా భూమన్న సోషల్ మీడియా ఇన్చార్జిగా విజయ్ భైంసా సలహాదారులుగా రాజేష్ కార్తీక్ శశి ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర నాయకులు పురుషోత్తం అనిల్ కుమార్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నిర్మల్ జిల్లా నూతన అధ్యక్షు

పిల్లల సమగ్రాభివృద్ధికి అంగన్వాడీలే పునాది



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ ప్రత్యేక గ్రామసభలో "అమ్మ మాట -- అంగన్వాడీ బడి బాట" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కాటారం ఆర్డీఓ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కోట రాజబాపు మహాదేవపూర్ గ్రామా సర్పంచ్ హాసినోబాను, సీడీపీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్, మండల స్థాయి అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రెండున్నర సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించి వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు పిలుపునిచ్చారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకొని పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.

ప్రైవేట్ పాఠశా లల్లో
జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి.

--- వనపర్తి జిల్లా టీడబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ పర్యవేక్షణ అధికారి కి వినతి .



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 10:(అంబటి స్వామి (ప్రతినిధి)వనపర్తి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల విషయంలో రాయితీలు కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా శాఖ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ని కలిసి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి శ్రీనివాసాచారికి టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీనివాసాచారి మాట్లాడుతూ, గతంలో కూడా జర్నలిస్టుల పిల్లలకు విద్యా విషయంలో రాయితీలు కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల విషయంలో రాయితీలు కల్పించేలా సంబంధిత విద్యాసంస్థలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు, ముఖ్యంగా శ్రీనివాసాచారికి టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా బృందం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆర్థికకార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి నిరంజన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రమను బాలరాజు ఇటీవల కాలంలో టీ డబ్ల్యూ సభ్యత్వం పొందిన విజయ రామ్ రెడ్డివినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు
స్కూలు ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్కు
వినతి పత్రం ఇచ్చిన టి ఎస్ జే యు నాయకులు.



ప్రతి సంవత్సరం ప్రైవేటు పాఠశాలల చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు 50% స్కూలు ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కు ఈరోజు వినతి పత్రం సమర్పించారు. టీఎస్ చేయు రాష్ట్ర నాయకులు పురుషోత్తం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిర్మల్ జిల్లా టీఎస్ జేయు కార్యవర్గం ముగిసినందున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సిరిగే రమేష్, ఉపాధ్యక్షుడిగా గోగుర్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా రాహుల్ గౌడ్ ను కోశాధికారిగా భూమన్న సోషల్ మీడియా ఇన్చార్జిగా విజయ్ భైంసా సలహాదారులుగా రాజేష్ కార్తీక్ శశి ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర నాయకులు పురుషోత్తం అనిల్ కుమార్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నిర్మల్ జిల్లా నూతన అధ్యక్షుడు సిరిగే రమేష్ మాట్లాడుతూ.... జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల సాధన కోసం సంక్షేమం కోసం పనిచేయడం కోసం నూతన కార్యవర్గం అహర్నిశలు పనిచేస్తుందని తెలియజేశారు

ఉన్నత విద్య -- ఉజ్వల భవిష్యత్తుకు మార్గం


సూరారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ అవగాహన ప్రచారం



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)ఉన్నత విద్య ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును సుస్థిరంగా తీర్చిదిద్దుకోవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పేర్కొంది. కళాశాల అడ్మిషన్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా సూరారం గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నేరుగా కలుసుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఉచిత విద్యా సదుపాయాలు, గ్రంథాలయ వసతులు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి విద్యార్థులకు ఉన్నత విద్య ప్రాముఖ్యతను వివరించారు.అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డిగ్రీ ప్రవేశాలు (దోస్త్) ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతున్నాయని, మూడో విడత అడ్మిషన్లకు జూన్ 15, 2026 చివరి తేదీ అని వివరించారు. అర్హులైన విద్యార్థులందరూ వెంటనే దరఖాస్తు చేసుకొని ఉన్నత విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తిగా పాల్గొని అధ్యాపక బృందంతో పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అధ్యాపకులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృంద సభ్యులు పాల్గొన్నారు.

హనుమకొండ జులైవాడ లో స్వచ్ఛందంగా
ఓటరు కార్డు, లేబర్ కార్డు, నమోదు కార్యక్రమం.

బి ఆర్ ఎస్ యువ నాయకుడు అంకం లక్ష్మణ్...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, జులైవాడ ప్రాంతానికి చెందిన యువ నాయకుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు దాటిన యువతి, యువకులకు ఓటర్ కార్డు నమోదు, లేబర్ కార్డు నమోదు కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా స్వచ్ఛందంగా నిర్వహించారు. బి ఆర్ఎస్ యువ నాయకుడు రాకేష్ రెడ్డి అనుచరుడు లక్ష్మణ్ ఆలోచనతో మొదలైన ఈ సేవా కార్యక్రమం సుమారు 700 కుటుంబాలు పాల్గొని తమ ఓటర్ కార్డు, లేబర్ కార్డును నమోదు చేసుకున్నారు. స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చేయాల్సిన కార్యక్రమాన్ని యువ నాయకుడు లక్ష్మణ్ చేయడం పట్ల కాలనీవాసులు ఆయన్ను అభినందించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ జులైవాడ ప్రాంతంలో అనేకమంది కూలీలు, ఆటో డ్రైవర్లు, తమకు లేబర్ కార్డు గురించి అవగాహన లేకపోవడం వల్ల తాను దగ్గరుండి వారికి అవగాహన కల్పించి లేబర్ కార్డు నమోదు చేయిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తన వంతు సహాయంగా తీసుకెళ్తానని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గునిగంటి చందర్, శివరాత్రి నాగరాజు, బలవంతుల అశోక్, పాముల రమేష్, గద్దెల వంశీ, ఆరూరి ప్రేమ్ కుమార్, గద్దెల శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూపురం
ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . జూన్ 10. (లోకల్ గైడ్) నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నటసార్వభౌమ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నల్లగొండ పట్టణ శాఖ ఆయన అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన తన తండ్రి అయిన నందమూరి తారక రామారావు వారు చలనచిత్ర రంగంలో రారాజుగా విరసిల్లిన చీరలోనే నందమూరి బాలకృష్ణ కారు కూడా తన తండ్రి అయిన అదే బాటలో పయనిస్తూ చలనచిత్ర రంగంలో అగ్రభాగాన నిలచిన నందమూరి బాలకృష్ణ 66వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించినాము. ఆయన ఆహర్నిశలు గృహిస్తూ అటు రాజకీయంగా ఇటు చలనచిత్ర రంగంలో సేవారంగంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నందమూరి బాలకృష్ణ కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇయ్యాలనే ఈ పార్టీ కార్యకర్తలుగా అదే అభిమానులుగా అనేకమందిని బాణాసంచా కాల్చి కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యావత్ తెలుగు ప్రజలకు గుండెల్లో నిలిచిన నందమూరి తారక రామారావు గారిని ఎట్లా ముందుకు తీసుకెళ్తా ఉన్నారు ప్రజలు అదేవిధంగా నందమూరి బాలకృష్ణ గారి కూడా ఆయన వారసత్వాన్ని కొనిక ఉంచుకొని ముందుకెళ్లాలని చెప్పి మరొకసారి ఆకాంక్షిస్తున్నాం ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిరిసంపదలు ఘనంగా ఇవ్వాలని చెప్పి మేము మరొకసారి వేడుకుంటా ఉన్నాం . ఈ కార్యక్రమంలో నలగొండ పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నందమూరి అభిమానులు పూల యాదగిరి, కృష్ణ, మహేశ్వరం అరవింద్, కాంచనపల్లి కిరణ్, అజయ్, బొంత రమేష్, దండంపెల్లి శంకర్ గౌడ్, తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి డాక్టర్ మంద సురేఖా రెడ్డికి సన్మానం

-ప్రపంచ తెలుగు సాహిత్య తెలుగు మహాసభలలో దక్కిన గౌరవం




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో "7వ ప్రపంచ తెలుగు సాహిత్య తెలుగు మహాసభలు" ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం లో ఘనంగా జరిగాయి. "చైతన్య సారస్వత పరిషత్ "– సౌజన్యం తో వేడుకగా జరిగిన ఈ మహా సభలకు "గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ"– వేదికగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా తమిళనాడు, కర్ణాటక, ఒడి షా, మహారాష్ట్ర, లకు చెందిన ప్రవాసాంధ్ర కవులు, రచయితలు, కళాకారులు, నటులు, గాయకులు, సాహితీ వేత్తలు, అన్ని రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సభలకు నాగర్‌కర్నూల్ జిల్లా వాసి డాక్టర్ మంద సురేఖా రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. సురేఖా "అసమాన్యుడు– రైతన్న" అనే కవితా శీర్షిక లోరైతు గొప్పదనం, రైతు కష్టాలు, రైతు నిరంతర శ్రమ జీవి, భాద్యతతో, నిద్రాహారాలు లేక పస్తులుండి కష్టాలు కన్నీళ్లు దిగమింగుకొని లోకానికి పట్టేడన్నం పెడుతున్నం పెడుతున్న గొప్పదనం "కాపుదనం"చేస్తున్న శక్తివంతుడు, అని తన కవిత్వాన్ని వినిపించారు. మరియు మరొక సదస్సు లో– " తెలుగు కథ – ప్రాంతీయ ప్రయోజనం" – అనే అంశం మీద– పత్ర సమర్పణ చేశారు. తెలుగు కథ, కథ లో అంతస్సూత్రం కథా ప్రయోజనం, మానవళి శ్రేయస్సు కు ప్రకృతియే ప్రధానం.జీవ వైవిధ్యాన్ని రక్షించుకోవాలని అంతర్జాతీయ మహా సభ – సెమినార్ లో పత్ర సమర్పణ చేసి అందరి చేత ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమం లో కె.వి.వి సత్యనారాయణ రాజుఫౌండర్ ఆఫ్ ఛాన్స్ లర్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, మాజీ – ఎంఎల్.సి,కందుల దుర్గేష్,సాంస్కృతిక శాఖ యువజన మంత్రి జ్యోతుల నెహ్రూ, ఎంఎల్ఏ, శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కాలారత్న కట్టిమాండ ప్రతాప్,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం,దాపార్తి సారధి, కవిసార్వభౌముడుశ్రీనాథ మహాకవి వంశంలో 13 వ వారసులు కావూరి శ్రీనివాస్ శర్మ ప్రముఖ కవి, పరిశోధకులు విశ్రాంత ఆరఖీయాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.వారి చేత సన్మానం ప్రశంసా పత్రం మెమంటో అందజేస్తూ,ప్రశంసించారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు, డాక్టర్ మంద సురేఖా రెడ్డి,ప్రతిభ ను, వాగ్దాటిని, కవితాశైలిని,విషయ పరిజ్ఞానాన్ని, దుర్గేష్ సాంస్కృతిక శాఖ, యువజన మంత్రి తెలుపుచూ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, అభినందించడం వల్ల ఎంతో సంతోషం కలిగిందని డాక్టర్ మంద సురేఖా రెడ్డి తెలియజేశారు.ఆమె ప్రస్తుతం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.

గ్రామ సభలతో సమస్యల పరిష్కారం.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలో బుధవారం గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యాలు, పింఛన్లు, ఉపాధి హామీ పథకం పనులు, ప్రజారోగ్య అంశాలు తదితర విషయాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామస్తులు తమ సమస్యలు, అవసరాలను గ్రామ సభ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వాటిని నమోదు చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం మాట్లాడుతూ...గ్రామ సభలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవని, గ్రామ ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగానే అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడతాయని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సభలో ప్రజలకు వివరించి, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతకు గ్రామ సభలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. అధికారులు మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు, ప్రతిపాదనలు సభలో చర్చకు వచ్చాయి. గ్రామ ప్రజల చురుకైన భాగస్వామ్యంతో గ్రామ సభ విజయవంతంగా ముగిసింది.

ఘనంగా నల్గొండ జిల్లా డీసీసీ
అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జూన్ 10 (లోకల్ గైడ్).నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. హృదయ భవన్ లో బాలలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై లాఠీలు తూటాలకు ఎదుర్కొని పోరాడిన నేత తెలంగాణ విద్యార్థి నాయకుడిగా ఆయన ఉద్యమాలు పోరాటం చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు అలాంటి నాయకుడు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు 2029లో సాదరణ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవి చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ స్వామి జిల్లా పెళ్లి పరమేష్, ఎరుపుల శ్రవణ్, ఏళ్ల రవీందర్ రెడ్డి, ముంతాజ్ అలీ, పగిళ్ల రాజు, ఇద భాస్కర్, తాడూరి శ్రీనివాస్, శరత్,జశ్వంత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.


అల్లాపూర్ డివిజన్ - వివేకానంద నగర్ న్యూ
అల్లాపూర్ లో మౌంటెన్ కిడ్స్ స్కూల్ ను
ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే, మాధవరం కృష్ణారావు





కుత్బుల్లాపూర్ జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి)అల్లాపూర్ డివిజన్ – వివేకానంద నగర్ న్యూ అల్లాపూర్ లో మౌంటెన్ కిడ్స్ స్కూల్ ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే, మాధవరం కృష్ణారావు ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, ఐలయ్య, తిరుపతి, వీరారెడ్డి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్డు బాట పడతా



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 10 (లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1,13,14,15 వార్డులకు సంబంధించిన వార్డు సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు



చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూమున్సిపల్ కౌన్సిలర్లు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, నాళాలు ఎప్పటికప్పుడు శుభపరచుకోవాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తాను త్వరలోనే వార్డు బాట పడతానని చెప్పారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో నాలుగైదు రోజులు పర్యటిస్తానని చెప్పారు. కౌన్సిలర్లు ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆయా వార్డుల్లో త్వరలోనే సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో రోడ్ల వెడల్పు, సిసి రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 3 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను ఎలాంటి కటింగులు లేకుండా అనేక సమస్యలను అధిగమిస్తూ కొనుగోళ్లు పూర్తిచేసి, రైతుల సేవలో తరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు భరోసా, రైతు భీమా, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని చెప్పారు. రాబోయే రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతుండగా, బీఆర్ఎస్ ఓరువలేకపోతుందని చెప్పారు. ప్రతిపక్షాల ధర్నాలకు రైతులు రావడంలేదని స్వయంగా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొనడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ , కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రైస్ మిల్ ఆపరేటర్స్ వేతన ఒప్పందం చేయాలి
సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 10 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ (సిఐటియు) జనరల్ బాడీ సమావేశం ఈరోజు పూసాల పెద్దమ్మ గుడి వద్ద జరిగింది, ఇందులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లు ఆపరేటర్స్ వేతన ఒప్పందం 2026 మే 16 తో ముగిసిందని వెంటనే నూతన వేతన ఒప్పందానికి చర్చలు జరపాలని నెల రోజుల క్రితం డిమాండ్ నోటీసు ఇస్తే ఇప్పటివరకు రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ స్పందించకుండా కనీసం చర్చలు కూడా పిలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు, ఇది సరైన పద్ధతి కాదని రైస్ మిల్లు ఆపరేటర్స్ యొక్క సహనాన్ని పరీక్షించొద్దని ఇప్పటికైనా రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్, ఆపరేటర్స్ యూనియన్ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 15న సమ్మె నోటీస్ ఇస్తామని, తదుపరి జరగబోయే సమ్మెకు రైస్ మిల్లు ఓనర్ అసోసియేషన్ నాయకత్వమే బాధ్యత వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షులు తాండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, బండారి స్వామి, రవీందర్, ప్రసాద్, సదయ్య, లింగయ్య, సుధాకర్ రావు, మల్లేష్, పర్వతాలు, శీను, రాజేష్, రాజు, రాజేశం, గణపతి, రవి, తిరుపతి, రమేష్, రాజయ్య, నయీమ్, వెంకటేష్, దుర్గయ్య, వసంత్, ప్రశాంత్, రాజు, రాకేష్, బాలకృష్ణ, నరేష్, సురేష్, ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

గనులు మరియు ఖనిజాల వేలం
- నిర్వహణకు జిల్లా స్థాయి ప్రీ-ఆక్షన్ కమిటీ సమావేశం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలోని బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వికారాబాద్ జిల్లాలో గనులు మరియు ఖనిజాల వేలం ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ప్రీ-ఆక్షన్ కమిటీ సమావేశము నిర్వహించారు.సమావేశంలో జిల్లాలో గుర్తించిన గనులు మరియు ఖనిజ వనరుల వేలానికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. వేలానికి ప్రతిపాదించిన ప్రాంతాల వివరాలు, భౌగోళిక సమాచారం, రిజర్వ్ ధరల నిర్ణయం, వేలం షెడ్యూల్, నిబంధనలు, పర్యావరణ అనుమతులు, భద్రతా చర్యలు మరియు ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించారు.గనుల వేలం ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలు, చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. అలాగే ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం సమకూరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో మోమిన్ పేట్, బంట్వ రం, నవాబ్ పేట్, పూడూర్, బొంరాస్ పేట్ మండలాల లో మైనింగ్ కు సంబంధించిన స్థలాలను త్వరిత గతిన సర్వే చేయించి రిపోర్ట్ సబ్మిట్ చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.సమ

ఊషన్నపల్లి పాఠశాలకు నీటి ట్యాంకు కొనిచ్చిన డాక్టర్ సంపత్

గంగారం సర్పంచి రేకుల జ్యోతి చేతుల మీదుగా అందజేత



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 10 (లోకల్ గైడ్ తెలంగాణ) కాల్వశ్రీరాంపూర్ మండలం, ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల కు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ ముస్కు సంపత్ పదివేల రూపాయల విలువైన నీటి ట్యాంక్ (వాటర్ ట్యాంక్)ను కొనివ్వగా, బుధవారం గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ప్రస్తుతం ఉన్న చిన్న నీటి ట్యాంకు రంధ్రాలు పడి కారుతోందని, పాఠశాల పిల్లల కోసం నీటి ట్యాంకు కొనివ్వాల్సిందిగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, డాక్టర్ ముస్కు సంపత్ ను కోరగా, ఆయన వెంటనే స్పందించారు. రూ.10 వేల విలువైన సింథటిక్ నీటి ట్యాంకును కొనిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ ముస్కు సంపత్ ను శ్రీరాంపూర్ తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు. డాక్టర్ సంపత్ సేవా భావానికి, మంచి మనసుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచి జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆమె కోరారు. ఈ విషయంలో గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు అందరూ ముందుకు రావాలని కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు చక్కని క్రమశిక్షణ, సత్ప్రవర్తన నేర్పించడంతోపాటు కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రేకుల జ్యోతి, విద్యా కమిటీ చైర్మన్ పెండ్లిస్వరూప, వార్డు సభ్యులు ఆవుల సునీత తిరుపతి, కూస లతరాజు, ముసుకు అంజయ్య, ముష్కే కుమారస్వామి, బొజ్జ వెంకన్న, మిరియాల మల్లేష్, చిక్కుల వంశీ, న్యాయవాది కూస సతీష్, ధరణి మణికంఠాచారి, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

మహాదేవపూర్ గ్రామపంచాయతీలో ఘనంగా గ్రామసభ

ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికపై సుదీర్ఘ సమీక్ష

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ



ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హసీనా భాను అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలను నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని



తెలిపారు.వాతావరణ శాఖ సూచనలను రైతులు పాటించాలని, అధిక యూరియా వినియోగానికి బదులుగా నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ మోతాదులోనే అధిక ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.జూన్ 15 నుంచి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, బూత్ స్థాయి అధికారులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వృత్తి శిక్షణ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఆర్డీఓ రవీందర్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఏడీఏ పాల్, సీడీపీఓ రాధిక, పీఆర్ డీఈ సాయిలు, వైద్యాధికారి సుష్మిత, ఎఫ్‌డీఓ రవి, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్స్ పెంచడానికి ప్రిన్సిపాల్ లు కృషి చేయాలి

వికారాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ కార్యాలయంలో నిర్వహించిన ప్రిన్సిపాల్ లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ఇంటర్ విద్య డైరెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి ప్రిన్సిపాల్ ఉపన్యాసకులతో సమన్వయం చేసుకుని ప్రణాళికాబద్ధం గా కృషి చేయాలని అన్నారు. ప్రతి జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం డైరెక్టర్ నిధులు విడుదల చేశారని తెలిపారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్ బోధన నిర్వహించాలని, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఎక్సైట్, నీట్, జె ఈ ఈ ఆన్లైన్ శిక్షణ ఇస్తామన్నారు.వెంటనే స్టడీ హార్స్ ప్రారంభించాలన్నారు. అనంతరం జిల్లా ఇంటర్ విద్యాధికారి కళాశాలల్లో నెలకొన్న సమస్యలపై ప్రిన్సిపాళ్లతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రూపాలక్ష్మి నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, సురేశ్వర స్వామి, నర్సిములు,స్వర్ణ లత, రోజారాణి,శ్రీనివాస్, ఉపన్యాసకులు శ్యామ్ రాజ్, రాఘవేందర్ గౌడ్, నరహరి అనంతరం ఆఫీస్ సిబ్బంది వినోద్, సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు

కోహెడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ చైర్మన్

చిలుక మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్లో పండ్లు పంపిణీ



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : కోహెడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు రామరాజు యాకన్న ఆధ్వర్యంలో సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జంగాల సునీల్ కుమార్ పాల్గొని మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇంకెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు . అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . మానవతా దృక్పథాన్ని చాటినందుకు రామరాజు యాకన్నను అభినందించారు . సమాజ సేవే నిజమైన జన్మదిన వేడుక కు అర్థమని అన్నారు . ఈ కార్యక్రమంలో సరస్వతి , శ్రీవాణి , దివ్య , అమల , మౌనిక సుమ , అశ్విని , పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నుంచి... గృహ ప్రవేశాల వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలి

కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మంత్రి జూపల్లి సమీక్ష

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్, జూన్ 10: ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, అది ఒక నిరుపేద కుటుంబం జీవితాన్ని మార్చే అద్భుత కార్యక్రమమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి, కొల్లాపూర్, కోదేరు మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై బుధవారం ఆయన క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, హౌసింగ్ డీఈలు, గెజిటెడ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొల్లాపూర్ నియోజకవర్గంలో మొదటి విడత కింద మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా అనుమతులు మంజూరై.. నిర్మాణాలు ప్రారంభించక పోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే 15 రోజుల్లోపు పక్రియను అంతా పూర్తి చేసి, సాంకేతికంగా అనుమతి పొందిన ప్రతి ఇంటి నిర్మాణం పనులు ప్రారంభం కావాల్సిందేనని అధికారులకు స్పష్టం చేశారు. ఒకవేళ గడువులోగా ప్రారంభం కాని ఇండ్లు ఉంటే, వాటిని అవసరమున్న ఇతర గ్రామాలకు కేటాయించే పరిస్థితి వస్తుందని ఆయన సుతిమొత్తగా హెచ్చరించారు. గ్రామాల్లో మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణం మొదలయ్యేలా ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.సాంకేతిక (ఫ్రా3) కారణాల వల్ల పేమెంట్లు నిలిచిపోయిన 57 మంది లబ్ధిదారుల సమస్యను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, గృహ నిర్మాణ శాఖ మంత్రితో నిరంతరం చర్చిస్తున్నందున త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పొరపాటున ఎల్-3 జాబితాలో చేరిన అర్హులైన నిరుపేదలకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ విధానాన్ని తీసుకువచ్చిందని స్పష్టం చేశారు. అధికారులు గ్రామానికి వెళ్లిన రోజే పెండింగ్ వెరిఫికేషన్లు పూర్తి చేసి, ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని అర్హులను ఎల్-1 జాబితాలోకి మార్చాలని ఆదేశించారు. 'మళ్లీ వస్తాం.. తర్వాత చూస్తాం' అనే ధోరణి వీడాలని, అర్హులైన ఒక్క నిరుపేద కూడా సాంకేతిక కారణాలతో ఇంటికి దూరం కాకూడదని కరాఖండిగా చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్లు నిర్మించుకోలేని అత్యంత నిరుపేద లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జూపల్లి వెల్లడించారు. సొంతంగా ఇల్లు కట్టించుకోలేని వారికి ప్రత్యేక ఏజెన్సీ ద్వారా సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రతినిధులు వీడియో ప్రజెంటేషన్ ద్వారా నిర్మాణ ప్రమాణాలు, పనుల దశలను వివరించగా, ఇటువంటి లబ్ధిదారులను గ్రామ స్థాయిలో గుర్తించి, ప్రత్యేక ప్రొఫార్మాలో వివరాలను సేకరించి నిర్దిష్ట గడువులోపు సమర్పించాలని ఎంపీడీవోలను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.నియోజకవర్గానికి రెండో విడత కింద మంజూరైన 2,000 ఇందిరమ్మ ఇండ్లలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. గతంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇండ్ల వివరాలను సేకరించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీవోలు గ్రామాల వారీగా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, హౌసింగ్ డీఈలు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నుంచి ఇంటి నిర్మాణం పూర్తై, గృహ ప్రవేశం వరకు తమ కర్తవ్య నిర్వహణగా భావించి అధికారులు పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు

మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి

ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించాలి

అనామలీ ఓటర్ల సమస్యలను పూర్తి ప్రక్రియ ద్వారా పరిష్కరించాలి

ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ 10:లోకల్ గైడ్ :అర్హులైన ప్రతి ఓటరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 12 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 10 లక్షల మంది వరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందన్నారు. వివిధ కారణాల వల్ల మిగిలిన 20 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీలు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని, బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని స్పష్టం చేశారు.మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని, ఫారం సమర్పించని పక్షంలో వారి పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండదని స్పష్టం చేశారు. అనంతరం అభ్యంతరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి సమస్యలు తలెత్తుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో అనామలీలను గణనీయంగా తగ్గించగలిగామని, గతంలో 30 శాతం ఉన్న అనామలీలను ప్రస్తుతం 20 శాతానికి తగ్గించామని తెలిపారు. 80 శాతం మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో సిస్టమ్ ద్వారా గుర్తించిన అనామలీలకు నోటీసులు జారీ చేసి పరిశీలన చేపడతామని చెప్పారు.తండ్రి-కొడుకు సంబంధంగా మ్యాపింగ్ చేసిన ఇద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నా, తాత-మనవడు సంబంధంగా నమోదు చేసిన వారి మధ్య తక్కువ వ్యత్యాసం ఉన్నా వాటిని అనామలీలుగా పరిగణించి నోటీసులు జారీ అవుతాయని తెలిపారు.అనామలీల సమస్య పరిష్కారానికి పూర్తి ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో గుర్తించిన లోపాలు గల ప్రతి అనామలీ ఓటరుకు నోటీసులు జారీ చేసి, వారి వివరణలు స్వీకరించి సవరణలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరుస్తామని తెలిపారు.అనామలీలుగా గుర్తించిన ఓటర్ల వద్ద సంబంధిత పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు జూలై 15 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు.పాత ఎస్-ఎస్ఆర్ జాబితాలో ఉండి మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని, రేషన్ కార్డును గుర్తింపు పత్రంగా పరిగణించబోమని స్పష్టం చేశారు. మ్యాపింగ్ కాని ఓటర్ల ప్రస్తుత స్థితి, గ్రామంలోనే నివసిస్తున్నారా, జీవించి ఉన్నారా లేదా, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. జనన తేదీలను కూడా పరిశీలిస్తామని చెప్పారు.జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రిలో ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి



ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి ఫారాలతో పాటుగుర్తింపు పత్రాలు కూడా సేకరిస్తారని, అనామలీ ఓటర్ల సమస్యలను అవసరమైన పత్రాల ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తమ పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు స్వీకరిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బీఎల్వో వివరాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, రమేష్, పి. నాగరాజు, బీజేపీ ప్రతినిధులు రాజేష్, వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గోపాలరావు, సత్యనారాయణ, సిపిఎం డి.తిరుపతి, ఎన్.వీరబాబు, ఆప్ ప్రతినిధి పి.శ్రీనివాస్, టీడీపీ పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, బిఎస్పి సిహెచ్ నాగేశ్వర రావు, ఎం.నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం 1.45 లక్షల కోట్లు వృధా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్లే కాలేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీని మంత్రి ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. అక్కడ జరుగుతున్న సాంకేతిక పరీక్షలు, పునరుద్ధరణ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో ఈ ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీరు అందించాలనే పవిత్ర లక్ష్యంతో 'ప్రాణాహిత-చేవెళ్ల' ప్రాజెక్టును తలపెట్టామని, అప్పట్లోనే 30 శాతం పనులు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. గత ప్రభుత్వానికి పేరు రాకూడదనే కుట్రతో ప్రాజెక్టు రూపరేఖలను మార్చి 'కాళేశ్వరం'గా రీడిజైన్ చేసిందని ఆరోపించారుకాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దాదాపు రూ. 1.45 లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసినప్పటికీ, ఆశించిన స్థాయిలో రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని మంత్రి మండిపడ్డారు. ప్రాజెక్టు డిజైన్ లోపాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగాయని ధ్వజమెత్తారు.ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీ భద్రత, పునరుద్ధరణ అంశాలపై కేంద్ర ప్రభుత్వ చట్టపరమైన సంస్థలు, దేశంలోని అత్యుత్తమ నిపుణుల కమిటీలు సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నాయని మంత్రి తెలిపారు. ఐఐటీ బాంబే జాయింట్ వెంచర్ ఆధ్వర్యంలో బ్యారేజీ పునరుద్ధరణకు సంబంధించిన డిజైన్ల రూపకల్పన జరుగుతోందన్నారు. జూలై మొదటి వారంలోగా ఈ అన్ని రకాల పరీక్షలు పూర్తవుతాయని, నిపుణుల కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు వేగవంతం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-టీజీఎస్పీడీసీఎల్ సీఎండీని కలిసిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు

-బిల్డర్ల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతామని సీఎండీ జితేష్ వి.పటేల్ హామీ



హైదరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విద్యుత్ శాఖ ఇటీవల అమలు చేస్తున్న నూతన సంస్కరణల వల్ల బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి.పటేల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ..కొత్త సంస్కరణల కారణంగా బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు పొందడంలో స్టార్ట్ వద్ద అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ అమలుతో తలెత్తుతున్న సమస్యలు, బిల్డింగ్ పూర్తయిన తర్వాత కమర్షియల్ మీటర్లను డొమెస్టిక్ కేటగిరీకి మార్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అమలులో ఉన్న విధానంలాగే బిల్డర్లు విద్యుత్ శాఖకు 10 శాతం అంచనా వ్యయాన్ని చెల్లించి, తమ అవసరాలకు అనుగుణంగా ప్రైవేటుగా ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్, కండక్టర్లను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అదేవిధంగా 25 కేవీఏ, 60 కేవీఏ, 90 కేవీఏ, 125 కేవీఏ కనెక్షన్లను పబ్లిక్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా కాకుండా డీటీఆర్‌ల ద్వారా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అండర్‌గ్రౌండ్ కేబుల్ విధానానికి బదులుగా ఓవర్‌హెడ్ లైన్ల ద్వారా డీటీఆర్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ సభ్యులు ప్రస్తావించిన అంశాలపై సీఎండీ జితేష్ వి.పటేల్ కూలంకషంగా చర్చించి, బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి త్వరలోనే తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిల్డర్ మిరియాల రాఘవరావు తో పాటు తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి.ప్రభాకర్ రావు, కార్యనిర్వాహక సభ్యులు జక్కా వెంకటరెడ్డి, జె.విద్యాసాగర్, బి. గోపాల్, కే.రాజారెడ్డి, పి.బి.ఎస్. విశ్వనాథం, వి.శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ, మధు, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆర్ ఎం పి ల వైద్య సేవలు భేష్ డాక్టర్ ప్రీతిరెడ్డి



నారాయణపేట జూన్ 10(లోకల్ గైడ్:గ్రామాల్లో వైద్య సేవలను అందిస్తున్న ఆర్ఎంపి పి.ఎం.పి ల సేవలు అభినందనీయమని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ప్రీతి రెడ్డిఅన్నారు.బుధవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గ్రామీణ వైద్య విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని స్త్రీ సంబంధమైన వ్యాధుల గురించి అవగాహనను కల్పించారు, నివారణ చర్యల గురించి వివ రించారు. స్నేహ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలను అందించాలని వైద్య మిత్రులకు సూచించా రు .ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితులలో గుండెపోటు వచ్చిన రోగికి కార్డియో పల్మనరీ రిసస్కుటేషన్ (సిపిఆర్) చేసే విధానాన్ని దృశ్యరూపకంగాడాక్టర్ ప్రణవ్ రెడ్డి డాక్టర్లకు వివరించారు.ఈ కార్యక్రమం లో గ్రామీణ వైద్య సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావు, కార్యదర్శి జమీర్ భాష, కోశాధికారికాశీం ,ఉపాధ్యక్షులువెంకట్రాములు ,చింతలయ్య మరియు గ్రామీణ వైద్య మిత్రులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..బేరి రామచంద్ర యాదవ్

-డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల



పూడూరు, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత రాజ్యాంగ నిర్మాత, బహుజనుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. పరిగి ప్రాంతంలో భవన కార్మికుల సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.అనంతయ్య నివాసం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, బహుజన సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జూన్ 13న వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని మాటుగూడెం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి కృష్ణయ్య, బి.అనంతయ్య, తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ జయంతుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్, ఎం.కుమార్, అరుణ్ కుమార్, నాగరాజు, లక్ష్మీదేవిపల్లి గోవు సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, యువత, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

పౌర సరఫారల సంస్థ డైరెక్టర్ వికారాబాద్ జిల్లాలో ఆకస్మాత్తుగా తనిఖీ



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :తెలంగాణ పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ శ్యామ్ లాల్, వికారాబాద్ జిల్లాలోని కులకచర్ల పి ఏ సి ఎస్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.అదేవిదంగా మోత్కూర్ లోని మహాలక్ష్మి బాయిల్డ్ రైస్ మిల్లును తనిఖీ చేశారు.కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రైస్ మిల్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెంకటా చారి తో కలిసి డైరెక్టర్ శ్యామ్ లాల్, మాట్లాడుతూ జిల్లాలోని వరి ధాన్యము కొనుగోళ్లను త్వరగా పూర్తిచేయాలనీ రైస్ మిల్లర్లను సూచించినరు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి మోహన్ కృష్ణ , డిఎం సివిల్ సప్లైఅధికారి సుదర్శన్, అడిషనల్ డిఆర్డిఏ నరసింహులు ,డిఎం సివిస్ డిసిఒ మరియు డీసీఎంస్ బిజినెస్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

చెరువుపల్లిలో నూతన గ్రామపంచాయతీ, సంఘ బంధం భవనాలను ప్రారంభించిన మంత్రి,

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 10. (లోకల్ గైడ్).మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు .బుధవారం అయన మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మండల కాంప్లెక్స్ భవనాల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణాలు నాణ్యతగా ఉండాలని ,సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు .అనంతరం చెరువుపల్లిలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు.ప్రతి మండలంలో మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి మండలానికి ఒక బస్సు మహిళా సంఘాలకు ఇచ్చామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని, మగవారితో సమానంగా ఎదిగేలా చూస్తామన్నారు. చెరువుపల్లికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అవసరమైతే మరో 50 ఇండ్లు ఇస్తామని, పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మాడుగుల పెళ్లి నుంచి చెరువుపల్లి వరకు రోడ్డుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. గ్రామ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి ,ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్ పిటిసి సైదులు, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, ఇటికాల నాగిరెడ్డి, సందీప్ ,హరికృష్ణ, నాగరాజు ,నరేందర్ రెడ్డి, లచ్చయ్య, దాచారం సర్పంచ్ జానయ్య, అధికారులు ఉన్నారు.

2027 నాటికి మేడిగడ్డ పునరుద్ధరణ పూర్తి: సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



భూపాలపల్లి :(లోకల్ గైడ్ (ప్రతినిధి)రాబోయే 2027 నాటికి మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తిగా పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణకై జరుగుతున్న సాంకేతిక పరీక్షల పనులను ఆయన ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రూ. 38 వేల కోట్లతో చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. అందులో భాగంగానే దాదాపు రూ. 11 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి కాగా, 30 శాతం పని పూర్తయిందన్నారు. అయితే, 2014 తర్వాత వచ్చిన ప్రభుత్వం కావాలనే ప్రాజెక్టు డిజైన్ మార్పు చేసి, లోపభూయిష్టంగా మేడిగడ్డ ప్రాజెక్టును రూపకల్పన చేసిందని విమర్శించారు.సుమారు రూ. 1,45,000 కోట్లతో మేడిగడ్డ బ్యారేజీ పనులు చేపట్టారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, తప్పుడు నిర్ణయాలు, లోపభూయిష్టమైన నిర్మాణం వల్లే బ్యారేజీ కుంగిపోయింది. 16.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన కాలయాపన వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగింది.” అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశ్లేషించేందుకు సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ వంటి ప్రతిష్టాత్మక సంస్థలచే అత్యంత పకడ్బందీగా సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకే ఈ చర్యలని స్పష్టం చేశారు. మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతు పనులను కూడా చేపట్టినట్లు చెప్పారు.పునరుద్ధరణ పనుల కోసం డిసైడ్ అండ్ డిజైన్ కన్సల్టెంట్ గా ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ‘ఆఫ్రీన్’ ను సంప్రదించామని, ఐఐటీ బాంబే నిపుణులతో సంయుక్తంగా రీ-డిజైన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి భారత సైన్యంలో అత్యంత నైపుణ్యం, అనుభవం కలిగిన కల్నల్ పరిషిత్ మెహ్రా చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని, ఈ కమిటీలో దేశ విదేశాల నుంచి ఎంతోమంది నిపుణులు ఉన్నారని తెలిపారు.

పునరుద్ధరణ కార్యచరణ - కాలపట్టిక
జూలై మొదటి వారం నాటికి:
బ్యారేజీలకు సంబంధించిన అన్ని రకాల సాంకేతిక పరీక్షలు పూర్తవుతాయి.

నివేదిక ఆధారంగా:వచ్చే పరీక్షల నివేదిక ఆధారంగా బ్యారేజీల పునరుద్ధరణకు తుది డిజైన్ రూపొందిస్తారు.నవంబర్ / డిసెంబర్ 2026: సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏ అనుమతులు రాగానే, ఈ వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ లేదా డిసెంబర్ మాసాలలో పనులు ప్రారంభిస్తారు.ఎండాకాలం 2027: ఒకే వర్కింగ్ సీజన్‌లో పనులన్నీ పూర్తి చేసి, 2027 ఎండాకాలం నాటికి ప్రాజెక్టును సిద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ప్రకటించారు.పునరుద్ధరణ పనులు ప్రారంభించడానికి ముందే ప్రతి బ్యారేజ్ యొక్క భౌతిక స్థితిని (ఫిసికల్ కండిషన్) క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, తనిఖీ కేంద్రాలను సందర్శించి ఎనర్జీ డిస్సేస్మెంట్ (ఎనర్జీ డిస్సేసెమెంట్) కూడా పరిశీలించినట్లు మంత్రి తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఇరిగేషన్ శాఖ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఆర్డీఓ రవీందర్, ఇరిగేషన్ ఎస్ఈ దస్తగిరి, ఈఈ రమేష్, కన్సల్టెంట్ ఈఈ యాదగిరి, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ సురేందర్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట



యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక-వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఋతు పవనాలు కీలకమని, సరైన సమయంలోసమ పాళ్లలో సరైన మోతాదులో వర్షాలు ఉంటేనే ఖరీఫ్ లో దిగుబడులు బాగుంటాయని కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. పంటల సాగులో ఋతుపవనాలు ఆలస్యం కావడం వల్ల వర్షాలకు మధ్య చాలా వ్యవధి ఉండటం నష్టం కలిగిస్తుందన్నారు. 2026 లో ఎల్లీనో ఉండనుందని

విరయ్య మేస్త్రికీ నీవాళ్లు అర్పించిన బిఆర్ఎస్ నాయకురాలు మనీషా లక్ష్మి మదన్ లాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 10 : మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో సూతరి మేస్త్రి చిత్తలూరి విరయ్య మరణం తో సింగరేణి మండల వ్యాప్తంగా ఒక్కసారి గా విషాదఛాయలు అలుముకున్నాయి. విరయ్య నెల రోజుల క్రితం ఖమ్మం నుండి కారేపల్లి వస్తున్న క్రమంలో మంచుకొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలు పలైన మేస్త్రి వీరయ్య మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలించి వైద్యం చేయించ్చినారు. తదనంతరం మరల ఖమ్మం లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అంధిచినప్పటికి విరయ్య ప్రాణాలు నిల్వలేదు. విరయ్య మరణం తో మండలం లోని తోటి కార్మికులు , సహచర కూలీలు ఒక్కసారిగా దిగభ్రాంతికి లోనైనారు. గత 30 సంవత్సరాలనుండి కారేపల్లి మండలం లో అనేక భవనాలు నిర్మించిన విరయ్య ఇకలేరు అన్నమాట యావత్తు మండల ప్రజలు తట్టుకోలేక పోయినారు. విరయ్య పార్థివా దేహాన్ని సహచర కార్మికులు, మండల ప్రజల కొరకు కారేపల్లి క్రాస్ రోడ్డు నుండి ర్యాలీ గా కారేపల్లి బస్టాండ్ సెంటర్ వరకు కొన్ని నిమిషాలపాటు ఉంచి పలువురు కార్మికులు, ప్రజలు, నాయకులు విరయ్య కు ఘనంగా నీవాళ్లు అర్పించినారు. తదనంతరం స్వగ్రామమైనా విశ్వనాథపల్లి గ్రామానికి విరయ్య పార్థివా దేహాన్ని తోటి కార్మికులు నినాదాలతో తరలించినారు.మేస్త్రి విరయ్య మరణ వార్త విన్న బి ఆర్ ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు మనీషా లక్ష్మి మదన్ లాల్ విశ్వనాథపల్లి గ్రామనికి చేరుకొని పూల మాలలతో ఘనంగా నీవాళ్లు అర్పించి , కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపినారు.ఈ కార్యక్రమం లో సింగరేణి మండల కార్మికులు, మాజీ జడ్పీటీసీ వాకుడోత్ జగన్, బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకుడు షేక్. గౌసుద్దీన్, నాయకులు తాత వెంకన్న, లకావత్ రాము, జడల కళ్యాణ్, డొంకనా రవీందర్, పల్లపాటి ఉపేందర్, రాజేష్, హరీష్, ఖలీల్ ఉల్లాఖాన్, రవీందర్ రెడ్డి, తాత ఉపేందర్, తదితరులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మేస్త్రి చిత్తలూరి వీరయ్య కు ఘనంగా నీవాళ్లు అర్పించినారు.

నగర పారిశుద్ధ్య నిర్వహణపై కమిషనర్ సమీక్ష సమావేశం

-స్వచ్ఛత, వ్యర్థాల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశం



సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నగరంలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పారిశుద్ధ్య సేవల అమలు, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి రోజు శానిటేషన్ ఆటోలు (సెట్ ఆటోలు) నిరంతరాయంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, విధులకు దీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విధించే జరిమానాల వివరాలను ప్రతిరోజూ ఆలస్యం లేకుండా సమర్పించాలని సూచించారు. అలాగే “నో బిన్-నో ట్రేడ్” విధానాన్ని కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని వార్డులలో జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి) అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించాలని, జూన్ నెలాఖరులోపు జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని వార్డులను పూర్తిగా సందర్శించాలని ఆదేశించారు. డ్రై వ్యర్థాలు, వెట్ వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు అనే నాలుగు రకాల వ్యర్థాల వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సమగ్ర విధుల కేటాయింపు ప్రణాళికను రూపొందించాలని, నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు (సి అండ్ డి వేస్టులు)తో పాటు ఇతర భారీ వ్యర్థాల సేకరణ కోసం ఆన్‌కాల్, షెడ్యూల్డ్ సేవల అమలుపై తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ (సోల్డ్ వెస్ట్ మేనేజ్మెంట్ – ఎస్ డబ్ల్యూఎం నిబంధనలపై కమిషనర్ వివరంగా అవగాహన కల్పించారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు, నిబంధనలు, విధానాలను క్షేత్రస్థాయి సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య ప్రమాణాల మెరుగుదలకు అన్ని పారిశుద్ధ్య కార్యక్రమాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిరంతర పర్యవేక్షణతో పాటు నిర్ణీత గడువులలో పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్కులర్ జారీ



లోకల్ గైడ్ “ ఖమ్మంసర్కులర్లు జారీ పట్ల జిల్లా విద్యాశాఖ.. ఇంటర్ విద్యాశాఖ అధికారులకు జర్నలిస్టుల కృతజ్ఞతలు

ఖమ్మం జూన్10: ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే. రవిబాబు లు సర్కులర్ ను జారీ చేశారు. జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లతో కూడిన జర్నలిస్టు బృందం ఈనెల ఐదవ తేదీన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన విషయం తెలిసిందే.. టిజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ బృందం చేసిన విజ్ఞప్తి మేరకు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా అధికారులు స్పందించి బుధవారం జర్నలిస్టు ప్రతినిధులకు సర్కులర్లను అందజేశారు. టీయూడబ్ల్యూజే (టి జే ఎఫ్) జిల్లా కమిటీ జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి మేరకు విద్యాశాఖ అధికారులు సర్కులర్లు జారీ చేయటం పట్ల జర్నలిస్టు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్రో ఈవినింగ్ ఎస్ .వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్ , పానకాలరావు,కమిటీ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, రోజా, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సెర్ఫ్ పారా మీటర్లను మెరుగు పరచాలి కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట జూన్ 10: సెర్ఫ్ పారా మీటర్లను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి స్త్రీనిధి సమీక్షా కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, నిరర్థక ఆస్తుల రికవరీపై ఎస్ఎన్ఆర్సి కమిటీ సభ్యులు, డిపిఎంలు, ఎపిఎంలు, సిసిలు, జెడ్ఎంఎస్ ఓబిలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని సిసిలందరికీ సూచించారు. అలాగే గ్రూప్ యూనిట్లను గుర్తించాలని, ఇప్పటికే జిల్లాకు షీ మార్ట్ మంజూరు చేయబడిందని తెలిపారు.అన్ని సెర్ఫ్ పారామీటర్లను మెరుగుపరచాలని ఆదేశించారు. జిల్లా లో ఏర్పాటు చేసిన కిషోర బాలికల సంఘాలలో ప్రతిభ కలిగిన అమ్మాయిలను ఎంపిక చేసి ఫోటో గ్రఫి, కంప్యూటర్ శిక్షణ కోసం హైదరాబాద్ పంపించేలా చూడాలని డిఆర్డీఏ వెంకట్ రాములు కు సూచించారు. జిల్లాకు హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ కూడా రాబోతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు మంజూరైన షీ మార్ట్ లో ఏ ఏ ఉత్పత్తులు పెట్టాలో జాబితా తయారు చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్ లో వారానికి ఒక రోజు (శుక్రవారం) మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయం ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. అలాగే మండలాల వారీగా స్కూల్ యూనిఫాం కోసం వచ్చిన బల్క్ క్లాత్ ను వెంటనే పంపించి, స్టిచ్చింగ్ బాధ్యత ను ఏపీఎం లు, సీసీ లు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మండలానికి ఒక మాస్టర్ ట్రైనర్ ఉంటారని, యూనిఫాం కొలతల హెచ్చు తగ్గులను ఆయన సరి చేస్తారని, పాఠశాలల హెచ్ ఎం, ఉపాధ్యాయుల తో సమన్వయం చేసుకుని యూనిఫాం లను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావే శంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, మున్సిపల్ కమిషనర్ శంకర్, డీపిఎంలు, ఏ పీ ఎం లు, సీ సీ లు, ఓ బీ లు పాల్గొన్నారు.


దొంగతనం కేసులో 7గురు నిందితుల అరెస్ట్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సమీపంలోని శాంతిఖని గనిలో జరిగిన కాపర్ వైర్ దొంగతనం కేసులో 7గురు నిందితులను బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ తెలిపిన వివరాల ప్రకారం కొద్దిరోజుల క్రితం శాంతిఖని గనిలో కాపర్ వైర్ దొంగతనం జరిగినట్లు సింగరేణి అధికారులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన టూ టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ తన సిబ్బందితో గని చుట్టుపక్కల ప్రాంతాలలో పెట్రోలింగ్ చేస్తుండగా కొంతమంది వ్యక్తులు పోలీసులను చూసి అనుమానస్పదంగా ప్రవర్తిస్తుండగా తమ సిబ్బంది వాళ్లను అడ్డుకొని విచారించగా వారి దగ్గర10కిలోల కాపర్ వైర్ దొరికిందని,ఇవి ఎక్కడివి అని అడగగా 7గురు నిందితులు శాంతిఖని గనిలో దొంగతనం చేశామని అక్కడే ఉన్న చెట్లల్లో దాచి పెట్టి ఈ రోజు వచ్చి తీసుకు వెళ్దామని వచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా రామకృష్ణాపూర్ పరిధిలో మరో 2నేరాలలోను వీరు నిందితులుగా ఉన్నారని సిఐ తెలిపారు.బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ,సిసిఎస్ ఎస్ఐ శిరీష,సిబ్బంది హేమ సుందర్,శ్రీనివాస్,రాజేశ్వర్,రాము లను అభినందించారు.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రక్తదాత ప్రోత్సాహక పురస్కారం.

---- గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకునేందుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం ..



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 10 :(అంబటి స్వామి ప్రతినిధి). వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం లభించడం వనపర్తి జిల్లా కే గర్వకారణంగా నిలిచింది. సమాజంలో స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన కల్పిస్తూ, యువతను రక్తదానం వైపు ప్రోత్సహించడంలో ఎమ్మెల్యే చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కా రాన్ని ప్రదానం చేయనున్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం వలన ఈ పురస్కారం దక్కింది. ఈ రక్తదా న శిబిరం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేక మంది రోగులకు ప్రాణదానంగా నిలిచే రక్తాన్ని అందిం చారు. రక్తదాన ఉద్యమాన్ని విజయవంతం చేయ డంలో ఎమ్మెల్యే కృషి ప్రశాంసానీయం. ఈ నేపథ్యం లో గవర్నర్ చేతుల మీదుగా అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారాన్ని అందుకోవాల్సిందిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ఆహ్వానం అందడం మరింత గర్వకారణంగా భావిస్తోన్నారు. మానవతా విలువలను చాటిచెప్పే ఈ గుర్తింపు వనపర్తి ప్రజలందరికీ ఆనందాన్ని కలిగిస్తుండగా, భవిష్యత్తులో కూడా రక్తదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువకులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

కన్నెపల్లి ఇసుక రీచ్‌లో అక్రమ వసూళ్లు లోడింగ్ కోసం రూ.3,000 డిమాండ్!

టీజీఎండీసీ సిబ్బంది చేతిలో లారీ డ్రైవర్‌కు అవమానం.. ఎండీకి బాధితుడి ఫిర్యాదు

భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం కన్నెపల్లి వాగు ఇసుక లోడింగ్ పాయింట్ వద్ద కొందరు ప్రభుత్వ సిబ్బంది బరితెగించారు.అని ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రుసుములు డీడీ రూపంలో సక్రమంగా చెల్లించినప్పటికీ, అదనపు వసూళ్లకు తెరలేపారు. లోడింగ్ చేయాలంటే రూ.3,000 లోడింగ్ ఛార్జ్ ఇవ్వాలంటూ లారీ డ్రైవర్‌ను వేధించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.బాధితుడి కథనం ప్రకారం..లింగంపల్లి రామారావు అనే లారీ యజమానికి చెందిన ఞూ07ఎ7338 నంబర్ గల లారీ బుధవారం (జూన్ 10న) కన్నెపల్లి వాగు లోడింగ్ పాయింట్‌కు వెళ్లింది. అయితే, అక్కడ విధుల్లో ఉండాల్సిన టీజీఎండీసీ ఇన్‌చార్జ్ బి. శ్రీనివాస్ అందుబాటులో లేరు. దీంతో లారీ డ్రైవర్ అక్కడ విధుల్లో ఉన్న రాజు, నవీన్ అనే టీజీఎండీసీ సిబ్బందిని సంప్రదించారు.లారీ లోడింగ్ చేయాలంటే అదనంగా రూ.3,000 ఇవ్వాలని సదరు సిబ్బంది డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి కట్టాల్సిన ఫీజులన్నీ కట్టాం కదా, అదనంగా డబ్బులు ఎందుకు ఇవ్వాలని డ్రైవర్ ప్రశ్నించగా... డబ్బులు ఇస్తేనే లోడింగ్ జరుగుతుంది,అని లేకపోతే లేదు అంటూ వారు తెగేసి చెప్పారు. అంతేకాకుండా, లారీ డ్రైవర్‌తో చాలా దురుసుగా, అవమానకరంగా ప్రవర్తించారు. ఇలా అడిగినందుకు తర్వాన్ పట్ట లెవలింగ్ చేస్తున్న లేబర్ కు రెచ్చగొట్టి ఉసిగొలిపి డ్రైవర్ మీదికి దాడికి ప్రయత్నించారుఈ అక్రమ వసూళ్ల వ్యవహారంపై లారీ యజమాని రామారావు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ (పి ఓ) కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఆయన కాల్ లిఫ్ట్ చేయలేదు. బాధ్యత గల అధికారులు అందుబాటులో లేకపోవడంతో సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేకపోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సంస్థలో పనిచేస్తూ ఈ విధంగా అక్రమంగా డబ్బులు డిమాండ్ చేయడం, ప్రజలతో అనుచితంగా ప్రవర్తించడంపై లారీ యజమాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ వసూళ్లపై తక్షణమే విచారణ జరిపి, లంచం డిమాండ్ చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ టీజీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎమ్ డి) కి బాధితుడు రామారావు బుధవారం ఈమెయిల్ ద్వారా లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై తదుపరి అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు చూడాలి.

భార్య హత్య కేసును ఛేదించిన సైబరాబాద్ పోలీసులు

-భర్తే సూత్రధారి..

బిహార్‌కు చెందిన సుపారీ ముఠాతో హత్య

సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 30వ తేదీన జరిగిన మహిళ హత్య కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మృతురాలి భర్తతో పాటు బీహార్‌కు చెందిన ఓ సుపారీ ముఠా సభ్యుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సి.హెచ్ శ్రీనివాస్ వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గండిగూడెం గ్రామ శివారులో మే 30 రాత్రి మీనా దేవి (36) హత్యకు గురయ్యారు. ఆమె భర్త అనిల్ కుమార్ సాహ్ తొలుత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తాము కూరగాయల మార్కెట్ నుంచి ఇంటికి ద్విచక్రవాహనంపై వస్తుండగా మీటర్ ఫ్యాక్టరీ సమీపంలో బైక్ ఆగిపోయిందని, ఆ సమయంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు తన భార్యను పొదల్లోకి ఈడ్చుకెళ్లి హత్య చేశారని తెలిపాడు. తనను అడ్డుకునే ప్రయత్నంలో దాడి చేసి గాయపరిచారని కూడా పేర్కొన్నాడు. మృతురాలి సోదరుడు సోను లాల్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి పర్యవేక్షణలో, ఆర్.సి.పురం డివిజన్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ బృందాలు మొత్తం ఎనిమిది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టాయి. మూడేళ్లుగా భార్యపై కక్ష..రూ.2 లక్షల సుపారీ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. గత మూడేళ్లుగా తన సంపాదన మొత్తాన్ని భార్య తన తల్లిదండ్రులకు పంపిస్తోందనే ఆగ్రహంతో పాటు, ప్రమాదం అనంతరం శారీరకంగా బలహీనపడిన తనను భార్య నిర్లక్ష్యం చేస్తోందనే కారణాలతో అనిల్ కుమార్ ఆమెపై కక్ష పెంచుకున్నట్లు తేలింది. ఈ క్రమంలో తనకు పరిచయం ఉన్న నేరచరిత్ర కలిగిన బీహార్‌కు చెందిన రింకూ కుమార్‌కు రూ.2 లక్షల సుపారీ ఇచ్చి భార్యను హత్య చేయాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు. రింకూ కుమార్ తన అనుచరులు రంజన్, నీరజ్‌లతో కలిసి మే 29న హైదరాబాద్‌కు చేరుకుని అనిల్‌తో సమావేశమై హత్యకు పథకం రచించారు. పథకం ప్రకారం మే 30 రాత్రి మీనా దేవిని హత్య చేసి, ఘటన అనంతరం బైక్‌ను నగర శివారులో వదిలేసి ప్రైవేట్ బస్సులో బీహార్‌కు పరారయ్యారు. అనంతరం అనిల్ కుమార్ సంఘటనను అపహరణ, లైంగిక దాడి, హత్య జరిగినట్లు చిత్రీకరించి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తనకు కూడా దాడి జరిగినట్లు నమ్మించేందుకు స్వల్ప గాయాలు చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో బీహార్ రాష్ట్రం పశ్చిమ చంపారన్ జిల్లా చన్‌పటియా ప్రాంతానికి చెందిన రంజన్‌ను పోలీసులు అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ప్రధాన నిందితుడు అనిల్ కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న రింకూ కుమార్, నీరజ్‌ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. రింకూ కుమార్‌పై గంజాయి, మద్యం అక్రమ రవాణా, కిడ్నాప్ తదితర కేసులు బీహార్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నీరజ్‌పై కూడా బీహార్‌లో పలు శారీరక, ఆస్తి సంబంధిత నేర కేసులు ఉన్నట్లు వెల్లడించారు. కేసును ఛేదించిన పోలీసు బృందాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించినట్లు డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు.

పుట్టపాగ మహేంద్ర నాథ్ సేవలు చిరస్మరణీయం -ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయం

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ : పుట్టపాగ మహేంద్ర నాథ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయం అని , ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యేలు డాక్టర్ సి.వంశీ కృష్ణ, డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పుట్టపాగ మహేంద్ర నాథ్ శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు బాగుపడాలని తన జీవితం ప్రజాసేవకే అంకితం చేశారని అన్నారు. ఆయన నిరాడంబర జీవనం, ప్రజల పట్ల నిబద్ధత, సామాజిక చైతన్యంతో కూడిన రాజకీయ దృక్పథం కారణంగా విశేష గౌరవాన్ని సంపాదించారు. ఆయన శతజయంతి ఉత్సవాలు ఆయన సేవలను స్మరించుకునే ఒక సువర్ణావకాశంగా నిలుస్తాయన్నారు. పుట్టపాగ మహేందర్ నాథ్ 1926 జూన్ 10న జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయనకు దేశభక్తి, సామాజిక బాధ్యతల పట్ల ఆసక్తి ఉండేదన్నారు. విద్యాభ్యాసం అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి ప్రవేశించడం జరిగిందని, ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొని, వారి ఆశయాలను ప్రతిబింబించే నాయకుడిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు గడిచారని కొనియాడారు. మహేంద్రనాథ్ రాజకీయ జీవితం ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిందన్నారు. వివిధ బాధ్యతలను నిర్వహిస్తూ గ్రామీణాభివృద్ధి, విద్యా విస్తరణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఆయన పారదర్శకత, నిజాయితీ, క్రమశిక్షణకు ప్రసిద్ధి చెందారని తెలిపారు. మహేందర్ నాథ్ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తూ. విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సవించడం జరిగిందన్నారు. పుట్టపాగ మహేందర్ నాథ్ శతజయంతి ఉత్సవాలు ఆయన ఆదర్శాలను భావితరాలకు పరిచయం చేసే ఒక చారిత్రక సందర్భమని. ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. పుట్టపాగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన శతజయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమాజాభివృద్ధి కోసం కృషి చేయడం ఆయనకు నిజమైన నివాళి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షు వంకేశ్వరం నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వంకేశ్వరం చెన్నయ్య, జెట్టి ధర్మరాజు, కె.మురళీధర్, పఠాన్ అబ్దుల్లా ఖాన్, వంకేశ్వరం లక్ష్మయ్య, డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ వంకేశ్వరం మాణెమ్మ, డాక్టర్ కె.ఎన్.రమేష్ చంద్ర, దినకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

టిజి-20 క్రికెట్ టోర్నమెంట్ వరంగల్ వారియర్స్ గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్10(లోకల్ గైడ్ న్యూస్):టిజి-20 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వరంగల్ వారియర్స్ జట్టు పరిచయ (+తీవవ్ ఽ వీవవ్) కార్యక్రమం రేపు సాయంత్రం 4.00 గంటలకు హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న నేపథ్యంలో, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ని విష్ణు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ విశేషాలు, యువ క్రికెటర్లకు కల్పిస్తున్న అవకాశాలు, అలాగే వరంగల్ వారియర్స్ జట్టుకు నెట్ బౌలర్ల ఎంపిక ప్రక్రియ గురించి కలెక్టర్ కి వివరించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

ప్లాస్టిక్ రహిత పర్యావరణమే లక్ష్యం.. కరకపట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో అవగాహన సదస్సు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 10: తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజులు" సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ములుగు మండలం కరకపట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో పర్యావరణ అవగాహన, ప్లాస్టిక్ రహిత ప్రాంగణాల ఏర్పాటుపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 21 పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఉత్పత్తుల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త పి. రవీందర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, నేల అందించేందుకు ప్లాస్టిక్ రహిత వాతావరణ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, జీవావరణానికి కలిగే నష్టాలను వివరించారు.ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, తమ పరిశ్రమల్లో పర్యావరణహిత విధానాలను అమలు చేస్తామని తెలిపారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా నార సంచులు, బట్ట సంచులు, మట్టి పాత్రలు, గ్లాసులు, చెక్కతో తయారైన స్పూన్లు వంటి ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు.పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై పరిశ్రమల ప్రతినిధులకు అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచింది.



బాధితులకు సమగ్ర సేవలు అందిస్తున్న భరోసా, సీడీఈడబ్ల్యూ కేంద్రాలు

-బాధితుల పునరావాసం, న్యాయ సహాయంపై కన్వర్జెన్స్ సమావేశం



సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఆదేశాల మేరకు జూన్ 9న సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో భరోసా, సీడీఈడబ్ల్యూ కేంద్రాల కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. బాధితుల సహాయం, పునరావాస సేవలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై కీలక భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు చర్చించారు. ఈ సందర్భంగా మహిళా, శిశు భద్రత విభాగం (డబ్ల్యూ అండ్ సిఎస్ డబ్ల్యూ) సైబరాబాద్ డీసీపీ సృజన కర్ణం మాట్లాడుతూ..అత్యాచారాలు, చిన్నారులపై లైంగిక దాడుల వంటి కేసులలో బాధితులకు తక్షణ భరోసా, న్యాయ పరిరక్షణ, వైద్య సేవలు, మానసిక కౌన్సెలింగ్, పునరావాస సహాయం ఒకేచోట అందించేందుకు తెలంగాణ పోలీసులు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుంచి తీర్పు వెలువడే వరకు బాధితులకు నిరంతర సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బాధితులను రాత్రి వేళలలో పోలీస్ స్టేషన్లలో ఉంచకుండా అవసరమైతే షెల్టర్ హోమ్‌లలో భద్రంగా ఉంచడం, సెక్షన్ 183 బీఎన్ఎస్ఎస్ ప్రకారం వాంగ్మూలాలకు ముందు పూర్తి వివరాలు నమోదు చేయడం, భరోసా కేంద్రాలకు ప్రత్యేక వైద్య అధికారులను కేటాయించడం వంటి సూచనలు చేశారు. మార్చి 2022 నుంచి మే 2026 వరకు భరోసా కేంద్రాలు 472 పోక్సో కేసులు, 314 అత్యాచార కేసులను నిర్వహించగా, 908 మంది బాధితుల సెక్షన్ 180 బీఎన్ఎస్ఎస్ వాంగ్మూలాలను నమోదు చేశాయి. అలాగే జిల్లా బాధితుల పునరావాస నిధి ద్వారా 284 మంది లబ్ధిదారులకు విద్య, వైద్యం, ఉపాధి అవసరాల కోసం రూ.70.35 లక్షల పరిహారం అందించారు. సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి డాక్టర్ అనూష, సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ కె.నరేందర్ రెడ్డి, రాజా రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంగ బి.భిక్షపతి, ప్రభాకర్ రెడ్డి (విద్యాశాఖ), సీఎంఓ బి. వెంకటేష్, డీసీపీఓ ఇంతియాజ్ రహీం, డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ లావణ్యతో పాటు సైబరాబాద్ పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని...



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్10(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఇటీవల నిర్వహించిన వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా దొంతి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి యుగేందర్, కార్యదర్శిగా బిరుదురాజు రఘురామరాజు, సంయుక్త కార్యదర్శిగా తాళ్లపెల్లి రవీందర్, కోశాధికారిగా సలీం, కార్యవర్గ సభ్యులుగా సంకేపల్లి దివాకర్ రెడ్డి, ఆడెపు భాస్కర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో వాకర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి పనిచేస్తూ ఆదర్శంగా నిలవాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. నూతన కమిటీ విజయవంతంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్లు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

'అరైవ్ అలైవ్' సదస్సులో రహదారి భద్రతపై అవగాహన.. హెల్మెట్లు, మెడికల్ కిట్ల పంపిణీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 10: సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఘనంగా నిర్వహించిన రహదారి భద్రత అవగాహన సదస్సులో తెలంగాణ రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీ శిఖా గోయల్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఐపీఎస్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో రహదారి భద్రతపై అవగాహన వీడియోలను ప్రదర్శించగా, 'కనువిప్పు' బృందం ట్రాఫిక్ నిబంధనలపై చైతన్య గీతాలతో ఆకట్టుకుంది. అనంతరం డీజీ శిఖా గోయల్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ, ప్రజల భద్రత పోలీసులకే కాకుండా సమాజం మొత్తానికి ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ (జూ=) ద్వారా ప్రాణాలను కాపాడే విధానాన్ని సదస్సులో ప్రదర్శించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ కె.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదు

-మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం..



పెద్దపల్లి, జూన్10(లోకల్ గైడ్):తెలంగాణా ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట చంద్రయ్య, సూర సమ్మయ్య మాట్లాడుతూ, బహుజనవాదం ముసుగులో నియోజకవర్గ ప్రజలమధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీధర్ బాబుకు ఆయన సోదరుడు శీనుబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అంతటి వ్యక్తిపై వ్యక్తిగతంగా మాట్లాడటం తగదని హెచ్చరించారు. నిలువెల్ల ఉన్మాదం నింపుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పుట్టమధు, బాల్క సుమన్ జైలుకు వెళ్ళడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రానికి ఐటి కంపెనీలతో పాటు రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతున్న శ్రీధర్ బాబుపై మరోసారి అసత్య వ్యక్తిగగ వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ది చెప్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి గంట వేంకటరమణరెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్, మాజీ ఎంపీటీసీ ముస్కాల శ్రీనివాస్, మోత్కూరి అవినాష్ గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు హాస్టళ్లు బలమైన పునాది -- హాస్టల్ ప్రారంభోత్సవంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక, (లోకల్ గైడ్)జూన్ 10: దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి స్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హాస్టల్‌ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను చేరుకోవడంలో హాస్టళ్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా సేవలు అందిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. కొత్త హాస్టల్ ప్రారంభంతో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

: ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్



పెద్దపల్లి, జూన్10(లోకల్ గైడ్):తెలంగాణా ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి కరింనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కావేటి సతీష్ యాదవ్ బుధవారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2009లో ఏర్పడిన తెలంగాణా జేఏసిలో కీలకంగా పనిచేసి, 2010లో తెలంగాణా తల్లి విగ్రహ ఏర్పాటులో కోదండరాం సారుతో కలిసి కరుణాకర్ ముఖ్యభూమిక పోషించారని గుర్తు చేశారు. కరుణాకర్ ఉద్యమ నేపధ్యాన్ని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవ్ని అప్పగించినట్లు సతీష్ వివరించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సతీష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ లాగింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

-వివిధ శాఖలతో సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ సమీక్ష



సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీరు నిలిచే ప్రాంతాల సమస్యల పరిష్కారం, శాఖల మధ్య సమన్వయం, ముందస్తు చర్యలపై సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన, ట్రాఫిక్ అధికారులు, హైడ్రా, జలమండలి, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, హెచ్ఎండీఏ తదితర శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ..వర్షాకాలంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి శాఖల సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయడంతో పాటు డ్రోన్ల ద్వారా పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..నీటి పారుదల మార్గాలలో అడ్డంకులు, పూడిక, ఆక్రమణలే ప్రధాన కారణాలని పేర్కొన్నారు. నాలాల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలతో శాశ్వత పరిష్కారాలు అమలు చేస్తామని తెలిపారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ..గుర్తించిన ప్రతి నీరు నిలిచే ప్రాంతానికి ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని చెప్పారు. సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి సమస్యల మూలకారణాలను గుర్తిస్తూ శాశ్వత పరిష్కారాల కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని 53 నీరు నిలిచే ప్రాంతాలలో 42 ప్రాంతాలలో పరిష్కార చర్యలు పూర్తికాగా, మిగిలిన ప్రాంతాలలో పనులు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలి, మాదాపూర్, జీడిమెట్ల, కూకట్‌పల్లి, మియాపూర్, రాయదుర్గం, పఠాన్ చేరు తదితర ప్రాంతాలలో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

కడియాల కుంట తండాను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా



(లోకల్ గైడ్ షాద్ నగర్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఫరూక్‌నగర్ మండలం కడియాల కుంట తండా సర్పంచ్ మూడవత్ రాజు నాయక్ చౌహాన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి ఎంపిఓ జయంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ప్రత్యేక అధికారి జయంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పై ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. మరియు రాబోయే వర్షాకాలంలో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని చెత్త ను నాలుగు రకాలుగా విభజించి త్వరలో అందించే నాలుగు డస్ట్ బిన్ లో చెత్త ను వేరు వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేయాలని అన్నారు. అనంతరం సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ మాట్లాడుతూ... కడియాల కుంట తండా ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తమ పాలకవర్గం ఒక్క ముఖ్య మని అన్నారు. దీనికోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపిఓ జయంత్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్, జిపిఓ సరిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం మరియు ఉప సర్పంచ్ తావు సింగ్ నాయక్, సీసీ కృష్ణయ్య వార్డు సభ్యులు చాట్ పట రవీందర్ తావు సింగ్,నీలా భాస్కర్, గోపి జ్యోతి రాజు, వివో ఏ రాజు, అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశా వర్కర్ సరిత మరియు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ప్రముఖుల యాదాద్రి పర్యటన



(లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఫరూక్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్కుర్తి నారాయణ సామాజిక కార్యకర్త నీల రవీందర్, ఫారుక్ నగర్ మండల్‌ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు హనుమారీ మురళీధర్, రంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, ఫరూక్ నగర్ మండల్ కోశాధికారి గజవాడ యశ్వంత్ రాజ్ తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ?లక్ష్మీనరసింహస్వామి ఆలయ ?చరిత్ర: యాదమహర్షి ఘోర తపస్సుకు మెచ్చి శ్రీమహావిష్ణువు నరసింహ అవతారంలో ఇక్కడ స్వయంభూవుడిగా వెలిశారు. ఆయన పేరు మీదుగానే దీనికి 'యాదగిరి' అని పేరు వచ్చింది.?పంచ నారసింహ రూపాలు: ఈ దివ్య క్షేత్రంలో స్వామివారు ఒకే గుహలో జ్వాలా, గండభేరుండ, యోగానంద, ఉగ్ర, మరియు లక్ష్మీ నరసింహస్వామిగా ఐదు రూపాల్లో దర్శనమిస్తారు.?యాదాద్రి వైభవం: తెలంగాణ ప్రభుత్వం ఈ ఆలయాన్ని పూర్తిగా కృష్ణశిలలతో (నల్లరాతితో) అత్యంత అద్భుతమైన శిల్పకళతో పునర్నిర్మించింది.నమ్మకం: ఇక్కడి స్వామివారిని దర్శించుకుంటే దీర్ఘకాలిక రోగాలు, గ్రహదోషాలు, మానసిక బాధలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని భక్తుల బలమైన నమ్మకం.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రి చిత్తలూరి వీరయ్య కు నీవాళ్లు అర్పించిన కమ్యూనిస్ట్ నాయకులు

-సిఐటియు జెండా కప్పి సంతాపం , అంతిమయాత్ర



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 10 : భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) సీనియర్ నాయకులు సుతార్ మేస్త్రి చిత్తలూరి వీరయ్య అంతిమయాత్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్ రోడ్ నుండి కారేపల్లి మీదుగా విశ్వనాథపల్లి వరకు వందలాదిమంది కార్మికుల ప్రదర్శనతో వేలాదిమంది ప్రజల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర జరిగింది. ఈ యాత్రకు సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర బిల్డింగ్ వర్కర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే లోతు రవి, శనగ రాంబాబు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అంతిమయాత్రలో సి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, వడ్డె అజయ్ బాబు, రేగళ్ల మంగయ్య, సూరపు రెడ్డి ఇంద్రారెడ్డి, టీ ఆర్ ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, వ్యాపారాస్తులు మూరిశెట్టి జగన్, ఎర్ర నరసింహారావు, హనుమకొండ రమేష్, సిఐటియు నాయకులు ముక్క సీతారాములు, కరెంట్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, హమాలీ యూనియన్ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్, రేగళ్ల మంగయ్య, వల్లభనేని మురళి మేస్త్రీలు నారాయణ, వెంకటేశ్వర్లు,కిరణ్, రాములు, శ్రీను, వందలాది మంది బిల్డింగ్ వర్కర్స్ పాల్గొన్నారు

తీగాపూర్ గ్రామంలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



(లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో సొంత నిధులతో మూడు చోట్ల ఐమాక్స్ లైట్లు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసి సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షాద్ నగర్ నియోజకవర్గంలో సొంత నిధులతో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో తీగాపూర్ లో మూడు చోట్ల ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,మల్లాపూర్ సర్పంచ్ నర్సిమ రెడ్డి,మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షిదశరథ్ నాయక్,కొత్తూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహులు గౌడ్,సోమ్లా నాయక్,జే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు



(లోకల్ గైడ్ షాద్ నగర్)సిద్ధాపూర్‌కు ఎలాంటి డోకా లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూరులో ముదిరాజ్ భవన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుపై నెలకొన్న భయాందోళనలకు షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తన మార్క్ స్పష్టతతో చరమగీతం పాడారు.ప్రజల పక్షాన నిలిచిన ఆయన చొరవతో కొత్తూరు మండలంలో డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే తేలడంతో ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారని సిద్ధాపూర్ సర్పంచ్ బాను నాయక్ అన్నారు.?ఈ ప్రజా విజయం ఎమ్మెల్యే చారిత్రాత్మక హామీ నేపథ్యంలో సిద్ధాపూర్ ప్రజల తరపున సర్పంచ్ బాను నాయక్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదలు చేశారు.

సబ్-ఇన్‌స్పెక్టర్లకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహన సదస్సు

-జీవిత సవాళ్లను అవకాశాలుగా మలుచుకుంటేనే విజయాలు సాధ్యం..సిపి డాక్టర్ ఎం.రమేష్



సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సబ్-ఇన్‌స్పెక్టర్ల కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో బుధవారం సీపీ కార్యాలయ ఆడిటోరియంలో ప్రత్యేక ఇంటరాక్టివ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సాంద్ర పాల్గొని వ్యక్తిత్వ వికాసం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణ, నాయకత్వ లక్షణాల పెంపు, వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధి తదితర అంశాలపై సబ్-ఇన్‌స్పెక్టర్లకు అవగాహన కల్పించారు. పోలీసు విధులలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ మానసిక దృఢత్వంతో విధులు నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఒత్తిడి పరిస్థితులలో సమతుల్య నిర్ణయాలు తీసుకోవడం, ప్రజలతో సానుకూల సంబంధాలు కొనసాగించడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, హెల్త్ మేనేజ్‌మెంట్‌తో పాటు కుటుంబ జీవితం, ఉద్యోగ బాధ్యతల మధ్య సమతుల్యతను పాటించడం ప్రతి పోలీసు అధికారికి అత్యంత ముఖ్యమని అన్నారు. మంచి ఆలోచనలు, ఉన్నత ఆశయాలు, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగితే జీవితంలో విజయాలు సాధించడం సులభమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమను తాము ప్రతిరోజూ విశ్లేషించుకుంటూ భవిష్యత్ లక్ష్యాల దిశగా కృషి చేయాలని సూచించిన సీపీ, పోలీసు శాఖ ఒక విశ్వసనీయ బ్రాండ్ అని, దానికి తగిన నైతిక విలువలు, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథాన్ని ప్రతి అధికారి కాపాడాలని తెలిపారు. దర్యాప్తు నిర్వహణలో వృత్తిపరమైన నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రజలతో సమన్వయం, చట్టబద్ధతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నిజాయితీ, నిబద్ధత, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే అవాంతరాలు, ఒత్తిళ్లు, సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలని, అపజయాలను పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగాలని సీపీ సూచించారు. నేటి బిజీ జీవితంలో నైతిక విలువలపై దృష్టి తగ్గుతోందని, వాటిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "అపకారికి ఉపకారం" అనే విలువను ఆచరిస్తూ సమాజంలో ఆదర్శప్రాయమైన పోలీసు అధికారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎవరూ పరిపూర్ణులు కాదని, నిరంతర అభ్యాసం, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథంతోనే ఉన్నత విజయాలు సాధించగలమని సీపీ డాక్టర్ ఎం.రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

"రాజు భాయ్" రాకతో కాంగ్రెస్ ఎస్సీ సెల్ లో ఫుల్ జోష్



మహబూబ్ నగర్ జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు పసుల రాజు మహబూబ్నగర్ డిసిసి ఎస్సి సెల్ అధ్యక్షుడిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. భారీ అనుచర వర్గం కార్యకర్తల మధ్య డిసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మహబూబ్ నగర్ శాసనసభ్యులు



యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ల సమక్షంలో ఆయన చార్జ్ తీసుకున్నారు. అంతకుముందు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ చౌరస్తా నుండి మహబూబ్నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ చౌరస్తా తెలంగాణ చౌరస్తా మీదుగా డీసీసీ కార్యాలయం వరకు దాదాపు 500 ద్విచక్ర వాహనాలతో వందలాదిగా హాజరైన అనుచరులతో ఆయన బైక్ ర్యాలీ నిర్వహించారు. డిసిసి కార్యాలయంలో ఆయనకు వందలాదిమంది ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నా జాతి అభివృద్ధికి సంక్షేమానికి ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతానని ఆయన వెల్లడించారు. గతంలో ఎవరు కూడా ఎస్సీలకు ప్రాధాన్యతను ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు ప్రాధాన్యత లభిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం నుండి ఎస్సీలకు రావాల్సిన లబ్ధి సంక్షేమ పథకాలను వారి గడప వరకు చేరుస్తానన్నారు. తనను ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చూడకూడదని మీలో ఒకడిగా చూడాలని వెల్లడించారు. అనంతరం డిసిసి కార్యాలయంలో ఆయన నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

జిల్లా ఉప వైద్యాధికారి కి ఘన సన్మానం



నారాయణపేట జూన్ 10:నారాయణ పేట్ జిల్లా ఉపవైద్య అధికారిగా డాక్టర్ సిద్దప్ప నియామకం సంద ర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బొట్టు రవి,మున్సిపల్ కౌన్సిలర్స్ రహీమ్ పటేల్, నీలాగౌడ్,మంజురు ఇలాహి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంజీత్ రెడ్డి బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి..అధికారులకు తక్షణ చర్యల ఆదేశాలు

-శేరిలింగంపల్లి జోన్‌లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించిన..కమిషనర్ జి సృజన



సైబరాబాద్, జూన్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ సూపరింటెండింగ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్‌లు, ఇతర అధికారులతో కలిసి బుధవారం జోన్ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కార్యాలయం సమీపంలో, సంతోష్ ధాబా వద్ద తరచుగా నీరు నిలిచే ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాల సమయంలో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, వర్షపు నీటి పారుదల పరిస్థితులు, నీటి నిల్వకు కారణమవుతున్న అంశాలను సమగ్రంగా అంచనా వేశారు. పరిశీలన సందర్భంగా కమిషనర్ జి.సృజన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షపు నీరు వేగంగా, సజావుగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, నీటి నిల్వ సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా, ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలను తక్షణమే అమలు చేయాలని సూచించారు. అలాగే, వర్షాకాలంలో అత్యంత ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా పనిచేస్తూ నగరంలో నీటి నిల్వ సమస్యలను తగ్గించేందుకు సమన్వయంతో చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

చాకెపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మండలంలోని చాకేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జంబి మౌనిక అధ్యక్షతన ప్రత్యేక అతిథిగా దివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్,ప్రత్యేక అధికారి వేదాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల్లో భాగంగా కార్యాచరణ సమాచార వ్యాప్తి ప్రణాళికలపై బుధవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా దివిజనల్ పంచాయతీ అధికారి మాట్లాడుతు నీటి వృధాను అరికట్టి,ప్లాస్టిక్ వాడకాని తగ్గిస్తు ప్రతి ఒక్క పౌరుడు సామాజిక బాధ్యతని కలిగి ఉండాలని,సురక్షిత తాగునీరు,ఘన వ్యర్థాల నిర్వహణ అవగాహన కల్పించడం,4రకాల చెత్త సేకరణ గురించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తయారు చేసెందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు.జల సంరక్షణ మన సంరక్షణ,మొక్కల పెంపకం వన మహోత్సవం,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ,వరద నిర్వహణ భద్రత అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిదంగా అలైవ్,అరైవ్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకై నిబంధనలు పాటించాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని